ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
తెలుగుదినపత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 16 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 23 | Thursday 16 April 2026 | Vol.No 28 Issue No .23 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు


- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్15 : పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. మిగతా2లో..

## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

- పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్,ఏప్రిల్15 : తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి మిగతా2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

- కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు
- బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే
- విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్15 : మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. గురువారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కులగణన లేకుండా మహిళా రిజర్వేషన్ల మిగతా2లో..

## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

- రెండోదఫా చర్చల వేళ ఇరాన్ డిమాండ్



టెహ్రాన్,ఏప్రిల్15 : అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 లక్షల కోట్లు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు మిగతా2లో..

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం ,
- రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం,
- లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు ,
- మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్15 : తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక మిగతా2లో..



# మహిళా బిల్లుకు ఓకే

## డీలిమిటేషన్ బిల్లుకు నో

- వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే



న్యూఢిల్లీ,ఏప్రిల్15 : పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన మిగతా2లో..

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

- యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే,
- డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం
- మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు,
- రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం

న్యూఢిల్లీ,ఏప్రిల్15 : తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం మిగతా2లో..



## పునర్విభజన జనాభా ప్రకారమే

- రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే
- సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



వరంగల్,ఏప్రిల్15 : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై మిగతా2లో..



## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

### దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్ 15 : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. మిగతా2లో..

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

- ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత



మిగతా2లో..

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 77 శాతం
- రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా




అమరావతి,ఏప్రిల్15 : ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత మిగతా2లో..

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు
- ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో స్థానం
- పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్15 : టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, మిగతా2లో..



## మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

- ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకోం
- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం
- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి మండిపాటు

న్యూఢిల్లీ,ఏప్రిల్15 : మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. మిగతా2లో..



## తెలంగాలో భగ్గుమంటున్న భానుడు

నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

## పునర్విభజన జనాభా ప్రకారమే

ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

ఈ విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

వికారాబాద్,ఏప్రిల్15 : వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు. 2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

## మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందన్నారు.

కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన ను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని ఎంపి మల్లు తెలిపారు. రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన పారల్మటెంట్ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అన్నారు.రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదని, మరి ఇంత కాలం మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదన్నారు. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేదని అన్నారు. 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉందన్నారు.

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లుతో మహిళా రిజర్వేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఏప్రిల్ 16న పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్దారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ది కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు

## జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

- అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు
- బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి

హైదరాబాద్,ఏప్రిల్15 : జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు.

ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10 రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్ఛార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించింది. బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి చంద్రబాబు కమిటీల కూర్పు చేపట్టినట్లు అర్థంఅ వుతోంది.

## మహిళా బిల్లుకు ఓకే

వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య (550)ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

# సంపాదకీయం

## దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్గ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఓక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది

# సామాజిక కార్యకర్త అన్నా హజారే ఆశీస్సులు అందుకున్న : ప్రబోధ సుమేర్




హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ.విశ్వనాథ్ ) : ‘ఉదయించే సూర్యుడు ప్రబోధ సుమేర్ కేవలం ఒక యువ నాయకుడు మాత్రమే కాదు, ఆధునిక కాలంలో గాంధేయ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్న ఒక యువ కెరటం. ‘గ్రామ ప్రబోధ‘ ద్వారా గ్రామీణాభివృద్ధికి, ‘యువ 4 భారత్‘ ద్వారా యువత సాధికారతకు సుమేర్ బృందం చేస్తున్న నిస్వార్థ కృషి నేటి భారతదేశానికి అవసరమైన నిజాయితీతో కూడిన, నిష్కళంకమైన నాయకత్వానికి నిదర్శనం అని ప్రఖ్యాత సామాజిక ఉద్యమకారుడు, స్ఫూర్తి ప్రదాత అన్నా హజారే అన్నారు. మహారాష్ట్ర లోని అన్నా హజారే నివాసమైన హింద్ స్వరాజ్ ట్రస్ట్, రాలేగాన్ సిద్ధి లో ఆయనను కలసిన ప్రబోధ సాధన నేషనల్ ఆర్గనైజేషన్, ఐ ఐ ఎ ఎస్ జి వ్యవస్థాపక అధ్యక్షుడు, “యువ 4 భారత్“ జాతీయ కన్వీనర్, ప్రబోధ సుమేర్ మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు అందుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మర్యాదపూర్వక , ఆదర్శాలు, స్ఫూర్తి సంభాషణలు పుస్తకాలు ఇచ్చి పుచ్చుకోవడం జరిగిందని, ప్రబోధ సుమేర్ తాను రచించిన పుస్తకాలను అన్నా హజారే గ్రంథాలయానికి బహుకరించగా, అన్నా హజారే సైతం తన పుస్తకాలను తనకు బహుమతిగా అందించారని సుమేర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నా హజారే చేసిన చారిత్రక ఉద్యమాలకు సంబంధించిన మ్యూజియాన్ని ఆయన నివాసాన్ని సుమేర్ సందర్శించారు. ఉన్నత జీవితానికి ఆరు సూత్రాలు, ప్రజాసేవలో ఉన్నతమైన జీవితాన్ని గడపడానికి అన్నా హజారే ఆచరిస్తున్న తన ముఖ్యమైన సూత్రాలు, స్వచ్ఛమైన ప్రవర్తన, స్వచ్ఛమైన ఆలోచనలు, జీవితంలో త్యాగగుణం, మచ్చలేని జీవితం, అవమానాలను భరించే శక్తి, ఎల్లప్పుడూ సత్యాన్నే ఆచరించడం అనే ఆరు ప్రధాన సూత్రాలను అన్నా హజారే బోధించారన్నారు. ఈ సందర్భంగా అన్నా హజారే వ్యక్తిగత సలహా, భవిష్యత్ మార్గదర్శకత్వం చేసి ఆత్మీయమైన సలహా ఇచ్చారన్నారు. “తనలాగా బ్రహ్మచారిగా మిగిలిపోవద్దని ఒక మంచి వ్యక్తిని వివాహం చేసుకొని, మీ బిడ్డలను సమాజానికి స్ఫూర్తినిచ్చే ఒక గొప్ప కార్యకర్తలుగా తీర్చిదిద్దండి. కుటుంబానికి, స్నేహితులకు, సమాజానికి, ముఖ్యంగా మీ తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ సహాయకారిగా, నిజాయితీగా ఉండండి,“ అని అన్నా హజారే హిత బోధ చేశారన్నారు. ఎలాంటి కల్మషం లేకుండా, సానుకూల దృక్పథంతో మీ పనిని కొనసాగిస్తూ ముందుకు సాగినప్పుడే మీరు గొప్ప రాజనీతిజ్ఞుడిగా, స్ఫూర్తిదాయక నాయకుడిగా ఎదుగుతారని అన్నా హాజరే తనను దీవించారన్నారు. తెలంగాణకు, యువతకు, తెలంగాణ రాష్ట్రానికి, ప్రత్యేకించి నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ ప్రజలకు అన్నా హజారే మద్దతు ఉంటుందని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారని సుమేర్ ప్రకటన తెలిపారు. సుమేర్ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ, “యువ 4 భారత్, ప్రబోధ సాధన నేషనల్ ఆర్గనైజేషన్, ఐ ఐ ఎ ఎస్ జి లకు అన్నా హాజరే పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఆర్ టి ఐ (సమాచార హక్కు చట్టం), డ్రగ్స్ అలాగే మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, యువత అభివృద్ధి వంటి అంశాలపై ప్రబోధ చేస్తున్న పోరాటానికి తన అండ ఉంటుందని హాజరే తెలుపుతూ, ఇంకా ఎంతో చేయండి. మీ ‘గ్రామ ప్రబోధ‘ లక్ష్య సాధనలో తాను ఎప్పుడూ తోడుగా ఉంటానని అన్నా హజారే స్పష్టం చేశారని సుమేర్ ప్రకటనలో తెలిపారు. రాలేగాన్ సిద్ధిని సందర్శించడం, అన్నా హజారే తో నా ఆలోచనలు పంచుకోవడం కేవలం ఒక ప్రయాణం కాదు, అదొక పవిత్ర యాత్ర, గొప్ప అనుభూతి అని, అన్నా హజారే ఆశీస్సులు, ఆయన బోధించిన జీవన సూత్రాలు, సత్యాలను అనుసరించి తెలంగాణ యువతతో కలసి గ్రామాల అభివృద్ధి కోసం అంకితభావంతో సేవ చేయాలనే జ్వాలను తనలో శాశ్వతంగా రగిలించాయని ప్రబోధ సుమేర్ తన ప్రకటన తెలిపారు.

# ఘనంగా నిర్వహించిన “కర్ణాటక సాహిత్య మందిరం“ 90 వ వార్షిక వేడుకలు




హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్): ప్రముఖ కర్ణాటక సాహిత్య మందిరం, హైదరాబాద్ 90 వ సంవత్సర వార్షిక వేడుకలు శనివారం, ఆదివారంనాడు ఎ3-4-168, సాహిత్య మందిర రోడ్, ఆడిటోరియం, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్ వేదికగా వైభవంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ హైదరాబాద్ సహకారంతో కర్ణాటక అభివృద్ధి అథారిటీ తెలంగాణ శాఖ హైదరాబాద్, కర్ణాటక సాహిత్య మందిరం ప్రెసిడెంట్ సురేంద్ర కలగేరి, సెక్రెటరీ నరసింహ మూర్తి,ట్రెజరర్ అదివ్యాచర్ నేతృత్వంలో కర్ణాటక సాహిత్య మందిరం 90 వ సంవత్సర వార్షిక రెండు రోజుల వేడుకల ఆనందోత్సవాల కార్యక్రమం మొదటిరోజు కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కన్నడ అతిథులను, ప్రముఖులను, కళాకారులను గౌరవించి వారిని సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధేంద్ర కులకర్ణి, అధ్యక్షులు కర్ణాటక శిక్షణ,సుబ్బ రాము, ఎల్ డి జి ఎం , కర్ణాటక బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్.కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే , అంబర్‌పేట నియోజకవర్గం.ఉమా రమేష్ యాదవ్, కార్పొరేటర్, కాచిగూడ డివిజన్, రోహిన్ రెడ్డి పాల్గొని 90 ఏళ్ల లోగో ఆవిష్కరణ, “పరిచయ“ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ‘హవ్యసి రంగభూమి‘ ఆర్. శ్రీనివాస్, బృందం (బెంగళూరు) వారిచే ప్రముఖ గీతాల గానం జరిగింది. అనంతరం సదస్సు (సింపాజియం ) కార్యక్రమంలో సోమన్న బెవినమరద, మాజీ ఎమ్మెల్యే, అధ్యక్షులు కన్నడ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి ప్రాధికార సంస్థ, బెంగళూరు.డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), కన్నడ శాఖాధిపతి (హెచ్ ఒ డి ), ఓయూ (ఉస్మానియా విశ్వవిద్యాలయం),డాక్టర్ టి.హెచ్. లావ కుమార్, సభ్య కన్వీనర్ కర్ణాటక నాటక అకాడమీ, బెంగళూరు,డాక్టర్ ఆర్.వి. మంజునాథ్, అధ్యాపకులు కన్నడ విభాగం, ఎస్ .ఎస్. ప్రభుత్వ ప్రథమ శ్రేణి కళాశాల, బళ్లారి. పాల్గొన్నారు. కన్నడ సాహిత్యానికి హైదరాబాద్ కన్నడిగుల సేవలు అందించినప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి. సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి.గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన అధ్యాపకులు. మమత అరసికెరె, కవయిత్రి. ఏనుగు నరసింహారెడ్డి, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, శశి కిరణ్ లను కన్నడ సాహిత్య మందిరం సభ్యులు సత్కరించారు. సాయంత్రం శాస్త్రీయ సంగీతం దమరుగ బృందం, బెంగళూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శృతి పాటిల్, ఐఐఎస్ , సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,అనంతపూర్ వెంకటేష్, సీనియర్ న్యాయవాది, గోపాల్ త్రాసి, కవి. పాల్గొన్నారు. దిగ్విజయంగా జరిగిన ఈ 90 వ వార్షిక వేడుకలలో రెండవ రోజు ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), విభాగాధిపతి (హెచ్ ఒ డి ) కన్నడ విభాగం, ఓయు హాజరయ్యారు. అనంతరం కవుల సమ్మేళనం కార్యక్రమంలో కవులు విశ్వేశ్వర ఎన్. మేటి, కవి, కార్యదర్శి కన్నడ సంఘం, ముంబై, సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి, గోపాల్ త్రాసి, కవి,గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన ఉపన్యాసకుడు, ప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి,గురురాజ్ కులకర్ణి, కవి, ధర్మేంద్ర పూజారి, సంపాదకులు శోధ వాణి, గిరీష్ జోషి, కవి, నాటక రచయిత,డాక్టర్ హరికృష్ణ మామిడి, రాష్ట్ర సంచాలకులు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ పాల్గొన్నారు.మహిళా గోష్ఠి కార్యక్రమంలో హెచ్.ఎస్. నిఖిల, ఆచార్యులు (ప్రొఫెసర్ ) చలనచిత్ర అధ్యయనాల విభాగం, ఈ ఆఫ్ ఎల్ యు , హైదరాబాద్. ఉపన్యాసకులుతారామతి కులకర్ణి, కవి, సంస్కృత పండితురాలు.విజయలక్ష్మి బసవ, బహుభాషా కవి, ఆచార్యులు ఏటీసీ , హైదరాబాద్, సుమతి నిరంజన్ రావు, ఉపాధ్యక్షురాలు కన్నడ నాట్య రంగ, హైదరాబాద్, పరిమళ జోషి, కవి, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, పరిమళ దేశపాండే, కవి, ఉపన్యాసకురాలు, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, ప్రవీణ దేశపాండే, కవి, నాటక రచయిత్రి. పద్మ మత్మారి, కవయిత్రి , ఉష దిదిగి, కవయిత్రి, పీయూష పగడాల, కవయిత్రి, వై. జ్యోతి, కవయిత్రి పాల్గొన్నారు. ఈ 90 వ వార్షిక ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.వి. నాగరాజ్ మూర్తి, అధ్యక్షులు –కన్నడ నాటక అకాడమీ, ప్రొఫెసర్ వి.బి. తారకేశ్వర్, ఆచార్యులు, విభాగాధిపతి – అనువాద అధ్యయనాల విభాగం, ఈ ఎల్ ఎఫ్ యు , హైదరాబాద్, హాజరయ్యారు అనంతరం కన్నడ నాటకం “కాలజ్ఞాని కనక“ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో కర్ణాటక సాహిత్య మందిరం సభ్యులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ లో “మలబార్ ఆర్టిస్ట్రీ స్టోర్“ ప్రారంభం



హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రపంచ స్థాయి బ్రాండ్ ఆభరణాలకు, అన్ని శుభకార్యాల ఆభరణాలకు డెస్టినేషన్ గా నిలుస్తూ, సాంప్రదాయానికి ఆధునికతను జోడిస్తూ ఆభరణాలను రూపొందిస్తున్న ప్రఖ్యాత మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ కళాత్మక ఆర్టిస్ట్రీ స్టోర్ ను ఘనంగా ఆవిష్కరించింది. శనివారంనాడు హైదరాబాద్ నగరంలోనిజూబ్లీ హిల్స్ రోడ్ నెంబర్ 10 లో “మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్తెలంగాణలో తమ “ నూతన గొప్ప ప్రపంచ స్థాయి ఇంటీరియర్స్, క్యూరేటెడ్ షోకేసెస్లతో , స్వచ్ఛమైన చక్కదనంతో కూడిన వాతావరణ ప్రపంచమైన ఈ కళాత్మక “మలబార్ ఆర్టిస్ట్రీ స్టోర్ ( ఆర్ట్ ఇన్ ఎవ్రి జ్యువెల్)“ ను ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే నవీన్‌డళి6:16 జూఎ, 13/04/2026ఠ +91 98493 82414: ఘనంగా నిర్వహించిన “కర్ణాటక సాహిత్య మందిరం“ 90 వ వార్షిక వేడుకలు హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ కర్ణాటక సాహిత్య మందిరం, హైదరాబాద్ 90 వ సంవత్సర వార్షిక వేడుకలు శనివారం, ఆదివారంనాడు ఎ3-4-168, సాహిత్య మందిర రోడ్, ఆడిటోరియం, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్ వేదికగా వైభవంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ హైదరాబాద్ సహకారంతో కర్ణాటక అభివృద్ధి అథారిటీ తెలంగాణ శాఖ హైదరాబాద్, కర్ణాటక సాహిత్య మందిరం ప్రెసిడెంట్ సురేంద్ర కలగేరి, సెక్రెటరీ నరసింహ మూర్తి,ట్రెజరర్ అదివ్యాచర్ నేతృత్వంలో కర్ణాటక సాహిత్య మందిరం 90 వ సంవత్సర వార్షిక రెండు రోజుల వేడుకల ఆనందోత్సవాల కార్యక్రమం మొదటిరోజు కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కన్నడ అతిథులను, ప్రముఖులను, కళాకారులను గౌరవించి వారిని సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధేంద్ర కులకర్ణి, అధ్యక్షులు కర్ణాటక శిక్షణ,సుబ్బ రాము, ఎల్ డి జి ఎం , కర్ణాటక బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్.కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే , అంబర్‌పేట నియోజకవర్గం.ఉమా రమేష్ యాదవ్, కార్పొరేటర్, కాచిగూడ డివిజన్, రోహిన్ రెడ్డి పాల్గొని 90 ఏళ్ల లోగో ఆవిష్కరణ, “పరిచయ“ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ‘హవ్యసి రంగభూమి‘ ఆర్. శ్రీనివాస్, బృందం (బెంగళూరు) వారిచే ప్రముఖ గీతాల గానం జరిగింది. అనంతరం సదస్సు (సింపాజియం ) కార్యక్రమంలో సోమన్న బెవినమరద, మాజీ ఎమ్మెల్యే, అధ్యక్షులు కన్నడ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి ప్రాధికార సంస్థ, బెంగళూరు.డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), కన్నడ శాఖాధిపతి (హెచ్ ఒ డి ), ఓయూ (ఉస్మానియా విశ్వవిద్యాలయం),డాక్టర్ టి.హెచ్. లావ కుమార్, సభ్య కన్వీనర్ కర్ణాటక నాటక అకాడమీ, బెంగళూరు,డాక్టర్ ఆర్.వి. మంజునాథ్, అధ్యాపకులు కన్నడ విభాగం, ఎస్ .ఎస్. ప్రభుత్వ ప్రథమ శ్రేణి కళాశాల, బళ్లారి. పాల్గొన్నారు. కన్నడ సాహిత్యానికి హైదరాబాద్ కన్నడిగుల సేవలు అందించినప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి. సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి.గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన అధ్యాపకులు. మమత అరసికెరె, కవయిత్రి. ఏనుగు నరసింహారెడ్డి, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, శశి కిరణ్ లను కన్నడ సాహిత్య మందిరం సభ్యులు సత్కరించారు. సాయంత్రం శాస్త్రీయ సంగీతం దమరుగ బృందం, బెంగళూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శృతి పాటిల్, ఐఐఎస్ , సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,అనంతపూర్ వెంకటేష్, సీనియర్ న్యాయవాది, గోపాల్ త్రాసి, కవి. పాల్గొన్నారు. దిగ్విజయంగా జరిగిన ఈ 90 వ వార్షిక వేడుకలలో రెండవ రోజు ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లింగప్ప గోనాల్, డీన్ కళల విభాగం (ఫాకల్టీ అఫ్ ఆర్ట్స్ ), విభాగాధిపతి (హెచ్ ఒ డి ) కన్నడ విభాగం, ఓయు హాజరయ్యారు. అనంతరం కవుల సమ్మేళనం కార్యక్రమంలో కవులు విశ్వేశ్వర ఎన్. మేటి, కవి, కార్యదర్శి కన్నడ సంఘం, ముంబై సి. రమేష్ బాబు, పదవీ విరమణ పొందిన కర్ణాటక బ్యాంక్ అధికారి, కవి, గోపాల్ త్రాసి, కవి,గోన్వార్ కిషన్ రావు, పదవీ విరమణ పొందిన ఉపన్యాసకుడు, ప్రహ్లాద్ జోషి, పదవీ విరమణ పొందిన బ్యాంక్ అధికారి, కవి,గురురాజ్ కులకర్ణి, కవి, ధర్మేంద్ర పూజారి, సంపాదకులు శోధ వాణి, గిరీష్ జోషి, కవి, నాటక రచయిత,డాక్టర్ హరికృష్ణ మామిడి, రాష్ట్ర సంచాలకులు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్‌పాల్గొన్నారు.మహిళా గోష్ఠి కార్యక్రమంలో హెచ్.ఎస్. నిఖిల, ఆచార్యులు (ప్రొఫెసర్ ) చలనచిత్ర అధ్యయనాల విభాగం, ఈ ఆఫ్ ఎల్ యు , హైదరాబాద్. ఉపన్యాసకులుతారామతి కులకర్ణి, కవి, సంస్కృత పండితురాలు.విజయలక్ష్మి బసవ, బహుభాషా కవి, ఆచార్యులు ఏటీసీ , హైదరాబాద్, సుమతి నిరంజన్ రావు, ఉపాధ్యక్షురాలు కన్నడ నాట్య రంగ, హైదరాబాద్, పరిమళ జోషి, కవి, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, పరిమళ దేశపాండే, కవి, ఉపన్యాసకురాలు, ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, హైదరాబాద్, ప్రవీణ దేశపాండే, కవి, నాటక రచయిత్రి. పద్మ మత్మారి, కవయిత్రి , ఉష దిదిగి, కవయిత్రి, పీయూష పగడాల, కవయిత్రి, వై జ్యోతి, కవయిత్రి పాల్గొన్నారు. ఈ 90 వ వార్షిక ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.వి. నాగరాజ్ మూర్తి, అధ్యక్షులు –కన్నడ నాటక అకాడమీ, ప్రొఫెసర్ వి.బి. తారకేశ్వర్, ఆచార్యులు, విభాగాధిపతి – అనువాద అధ్యయనాల విభాగం, ఈ ఎల్ ఎఫ్ యు , హైదరాబాద్, హాజరయ్యారు అనంతరం కన్నడ నాటకం “కాలజ్ఞాని కనక“ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో కర్ణాటక సాహిత్య మందిరం సభ్యులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# నిల్వ ఉంచిన ఉల్లిగడ్డరాశిఅగ్నికి ఆహుతి

## లబోదిబో మంటున్న బాధిత రైతు.

## 150 ప్యాకెట్ల ఉల్లిగడ్డదగ్ధం..

ఊట్కూర్, ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర) ఆరుగాలం ఎంతో కష్టపడి ఉల్లిగడ్డ పంట పండించిన రైతు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ పొలం వద్ద నిల్వ ఉంచగా గుర్తు తెలియని దుండగులు ఉల్లిగడ్డ రాశికి నిప్పంటించిన సంఘటన నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకెళితే బాధిత రైతు మహాదేవప్ప, కథనం ప్రకారం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహాదేవప్ప వ్యవసాయ బోరుబావి కింద ఈ ఏడాది మూడు ఎకరాల్లో ఉల్లిగడ్డ పంట సాగు చేసి మార్కెట్ లో గిట్టుబాటు ధర లేకపోవడంతో పండించిన ఉల్లిగడ్డను వ్యవసాయ పొలంవద్ద నిల్వ చేశాడు. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఉల్లిగడ్డ రాశికి నిప్పు పెట్టడంతో సుమారు 150 ప్యాకెట్ల ఉల్లిగడ్డ పూర్తిగా దద్దమైందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచిన పంట అగ్నికి ఆహుతి కావడంతో మహాదేవ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దగ్ధమైన ఉల్లిగడ్డ పంట సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని రైతువాపోయాడు. ప్రభుత్వం బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# స్క్రీన్ షాట్ పంపగలరసోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి.. ట్రాఫిక్ రూల్స్ పాటించండి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

శేరిలింగంపల్లి. ఏప్రిల్ 15: ( విజన్ ఆంధ్ర)సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖూఎ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు మరియు సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు . విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా, పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ,, 2001 సమయంలో మా నాన్న ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు మరియు అధికారులు చెబుతున్నట్లుగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ, ట్రాఫిక్




నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాంమరో రోడ్డు ప్రమాద బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ "నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ, కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను."ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ,, తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ-× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ జఎ. శ్రీధర్, ఖూఎ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# రహదారులపై వడ్ల సిరులు నరకానికి దారులు



నిజామాబాద్ ఏప్రిల్15:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల పరిధిలో భీంగల్ నుండి కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారిలో రైతులు వడ్లను ఎండబెట్టడం పెరుగుతోంది. పంట కోత అనంతరం తేమ తగ్గించేందుకు రైతులు గ్రామీణ రహదారులను వినియోగిస్తున్నారు. అయితే ఈ విధానం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారులపై వడ్ల గుట్టలు వేసి ఎండబెట్టడం వల్ల వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ సైతం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, రహదారులపై వడ్లు ఎండబెట్టకూడదని సూచిస్తోంది. అయితే రైతులు మాత్రం గిడ్డంగులు, సరైన ఎండబెట్టే ప్రదేశాలు లేకపోవడం వల్ల ఈ విధానాన్ని అనుసరిస్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పిస్తే సమస్య తగ్గుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు తగిన చర్యలు తీసుకుని రైతులకు వడ్లు ఎండబెట్టే స్థలాలు ఏర్పాటుచేయించడంతో పాటు రహదారి భద్రతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఆదిలాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మంత్రిగా నా సహకారం ఉంటుంది

## - తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15 , (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా" అలైవ్ - అరైవ్ " రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆదిలాబాద్ పట్టణానికి విచ్చేసిన తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.... యువజన కాంగ్రెస్ నాయకుడిగా విద్యార్థి నాయకుడిగా, వివిధ సందర్భాలలో ఆదిలాబాద్ రావడం జరిగిందని మంత్రి అయిన తర్వాత మొదటిసారిగా అదిలాబాద్ కి రావడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న డి లిమిటేషన్ ప్రక్రియ పై మాట్లాడుతూ డి లిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ లాంటి సంస్కరణలు పాటించిన దక్షిణాది రాష్ట్రాల నష్టపోతున్నాయని, మనువాద సిద్ధాంతాలు అమలు చేసే బిజెపి పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మహిళల వ్యతిరేక పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా మహిళలకు అవకాశం ఇచ్చిందని, అలాగే దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ, లోక్ సభ స్పీకర్ గా మీరా కుమార్ ఇలా మహిళ లకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందని కానీ బిజెపి పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు మహిళలు అధ్యక్షులుగా పనిచేసిన దాఖలా లు లేవని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉచిత సన్న బియ్యం,రేషన్ కార్డులు, 500




కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు , ఇటీవల జరిగిన సర్పంచ్,మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన విధంగా వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారులి . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ , బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడే గజేందర్ , టిపిసిసి మాజి జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత ,మాజీ డిసిసి సాజిద్ ఖాన్ , కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజి డిసిసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభడ జిల్లా కలెక్టర్‌కు అధికారుల అభినందన

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్రా);ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచడంతో, పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలను అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం అందించినందుకు కలెక్టర్‌కు అధికారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ ఫలితాలు అందరి కృషి ఫలితమని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి జిల్లాను విద్యారంగంలో ముందువరుసలో నిలపాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన




వారిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వేడిగాలులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్రా); జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సాధారణ స్థాయికి మించి 1.5లీజ నుండి 3.5లీజ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని, జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు వేడి గాలులు (హీట్‌వేవ్) ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద అవసరమైన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. చలివేంద్రాల్లో ప్రజలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జిల్లాలో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి అమలు చేయాలని, ప్రదేశాల




వారీగా వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ (×వీణ) వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, డీహైడ్రేషన్ చికిత్సకు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 2026-2027 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తుండడంతో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తుండడంతో గద్వాల మండలం కాకులారం గ్రామ జడ్పీహెచ్ఎస్ లో భవన నిర్మాణానికి బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతానికి ఇక్కడ సుమారు 130 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో సుమారు 1500 మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాల విస్తరణ అవసరమని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇక్కడ 5 ఎకరాల స్థలం ఉండడంతో పెద్ద డైనింగ్ హాల్ నిర్మాణం, క్రీడా మైదానం ఏర్పాటు, అలాగే ఇంటర్మీడియట్ (11, 12 తరగతులు) కోసం అదనపు తరగతి గదుల నిర్మాణం అవసరమని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల శ్రేయస్సు కోసం సైన్స్ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ (40 ̇ 60 మంది సామర్థ్యంతో), లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే మంజూరైన 24 తరగతి గదుల నిర్మాణం (గ్రౌండ్ ఫ్లోర్ 12, ఫస్ట్ ఫ్లోర్ 12) పనులపై సమీక్ష నిర్వహించగా, మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనపు నిధులు అవసరమని గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. అదనంగా శిక్షకుల నియామకం, క్యాంపస్ అభివృద్ధి కోసం ఫెన్సింగ్, బౌండరీ వాల్, అంతర్గత రోడ్లు నిర్మాణం వంటి అంశాలు కూడా చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయి విద్యా, వసతి, క్రీడా సదుపాయాలతో కూడిన క్యాంపస్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో డీఈవో విజయలక్ష్మి, ఈడబ్ల్యుఐడిసి డిఈ ఇక్బాల్ హుస్సేన్, ఏఈ మోహన్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి మైఖేల్, తదితరులున్నారు.

# మహనీయుల జీవిత చరిత్రలు స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)విద్యార్థులు తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకునేందుకు మహనీయుల జీవిత చరిత్రలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ఎస్సీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం అనే అంశంపై పోటీలు నిర్వహించగా జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, పలువురు వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు

# కాసాల పంచాయతీ జనరల్ బాడీ మీటింగ్ బైకాట్

## సర్పంచి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన వార్డు సభ్యులు

## విజన్ ఆంధ్ర హత్తుర

మండలంలోని కాసాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశాన్ని మెజారిటీ వార్డు సభ్యులు బైకాట్ చేశారు. సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వారు ఆరోపించారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ గ్రామంలో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో సర్పంచి వెనుకడుగు వేస్తున్నారని వారు మండిపడ్డారు. గత నాలుగు నెలలుగా గ్రామ సభల్లో,జనరల్ బాడీ సమావేశాల్లో సమస్యలను గుర్తించడం,తీర్మానాలు చేయడం తప్పా అభివృద్ధి శూన్యమని వారన్నారు. త్రాగు నీటి సౌకర్యం,మురికి కాలువల నిర్మాణం, విద్యుత్తు స్తంభాల పటిష్టం,దోమల నివారణకు పారిశుధ్య చర్యలు లాంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా సర్పంచి నిర్లక్ష్యంగా,ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. వార్డుల వారిగా ఆయా వార్డుల్లో తిష్టవేసిన సమస్యలను సర్పంచి దృష్టికి తీసుకెళ్లగా ఎవరి వార్డు సమస్యలను ఆ వార్డు మెంబరే సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని సమస్యలను



పరిష్కరించుకోవాలని గట్టిగా వారిస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిత,సులోచన,ప్రమీల,అనిత,షైనాజ్, ప్రతాప్,సాగర్,నగేష్ తదితరులు ఉన్నారు.

# చిత్తడి నేలల గుర్తింపునకు చర్యలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్రా); జిల్లాలో చిత్తడి నేలల (వెట్‌ల్యాండ్స్) గుర్తింపు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిత్తడి నేలల అభివృద్ధి ద్వారా పర్యాటక అవకాశాలు పెరిగి, జిల్లాకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు. త్తడి నేలలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని,



జీవ వైవిధ్య పరిరక్షణకు అవి ఎంతో అవసరమని కలెక్టర్ వివరించారు. నిబంధనలకు అనుగుణంగా చిత్తడి నేలలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోడ్డు నిర్మాణం పని నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.హరిత

విజన్ ఆంధ్ర అసిఫాబాద్ ఏప్రిల్ 15.ఎల్లారం గ్రామపంచాయతీలోని కంచర్గూడా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోడ్డు నిర్మాణం పని నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హరిత, రోజు కూలి 307 వచ్చే విధముగా మార్కౌట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు, కూలీలకు కూడా కొలతల ప్రకారం పని చేయవలెనని తెలిపినారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలలో భాగంగా నీడ, నీరు మరియు ప్రథమ చికిత్స పెట్టే ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తా రామ్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ,మరియు గ్రామ సర్పంచి నిలబయి సీతారాం మరియు ఉపాధి హామీ



సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా: మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర): స్థానిక సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ షావలిష్ కంపెనీ దగ్గర సుమారు 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నూతనంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణనాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య, కిషోర్,విజయ్ కుమార్, లావణ్య,రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## నేరేడ్ మెట్ లో 'అర్రైవ్ అలైవ్'

### ప్రయాణికులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : మల్కాజ్గిరి ఏసీపీయాదగిరిరెడ్డి



మల్కాజిగిరి, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర): 'అర్రైవ్ అలైవ్'క్యాంపెయిన్లో భాగంగా బుధవారం నేరేడ్ మెట్ పోలీసులు ఆధ్వర్యంలో ఓల్డ్ పీఎస్ వద్ద రోడ్డు భద్రతపైఅవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఆర్ డిగ్గీ స్కూల్ విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్కాజ్గిరి ఏసీపీయాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, రోడ్డు నియమాలను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగాహెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ వంటి అంశాలపై అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేరేడుమెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సై సాయి అవినాష్, ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ రెడ్డి, సూర్య, ఎస్ ఆర్ డి జి స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## లింగంపల్లి నుండి కాకినాడకు రెగ్యులర్ గా ట్రైన్ సేవలు

### పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 15: (విజన్ ఆంధ్ర)చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి ప్రాంతవాసుల చిరకాల కోరికగా ఉన్న లింగంపల్లి నుండి కాకినాడ వెళ్లే కాకినాడ టౌన్ ఎక్స్ప్రెస్ రైలు నెంబర్ 12775/12776 మంగళవారం నుండి రెగ్యులర్ ట్రైన్ గా సేవలు అందిస్తుంది. ఈ రైలు ఇంతకుముందు వారానికి మూడు రోజుల పాటు సోమవారం, బుధవారం, శుక్రవారం మాత్రమే లింగంపల్లి – కాకినాడ – లింగంపల్లి మధ్య నడిచేది. తేదీ 21 ఏప్రిల్ 2026 మంగళవారం నుండి రెగ్యులర్ సర్వీస్ గా ప్రతి మంగళవారం, గురువారం, శనివారం, ఆదివారం సహా వారం మొత్తం లింగంపల్లి – కాకినాడ – లింగంపల్లి స్టేషన్ల మధ్య సేవలు అందిస్తుంది. ఈ ప్రాంతంలో స్థిరపడ్డ ఆంధ్ర ప్రాంత వాసులకు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుంది. గడిచిన సంవత్సర కాలంగా ఈ ఎక్స్ప్రెస్ రైలును రెగ్యులర్ సర్వీస్ గా మార్చాలని చేస్తున్న ప్రయత్నం సఫలం అయినందుకు ఈ ప్రాంత వాసులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ శ్రీధర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఎక్స్ప్రెస్ రైలును రెగ్యులర్ రైలుగా మార్పించడానికి శేరీ లింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ కీలక పాత్ర పోషించారని, నిరంతరం ఎంపీ కార్యాలయంతో పాటు రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఈ ప్రాంత వాసుల కోరిక నెరవేరడానికి ముఖ్య పాత్ర పోషించారని ఈ రైలు ప్రతిరోజు రాత్రి 7.00 గంటలకు లింగంపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6: 03 నిమిషాలకు కాకినాడ చేరుతుందని తెలిపారు

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

### దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్ 15 నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆధారాలు లేకున్నా ఆగని వేటగా మహానగరాన్ని జల్లెడ పట్టి మైనర్ బాలికను కాపాడిన

### గద్వాల్ పోలీస్ విజయగాథ... జిల్లా ఎస్పీ





గద్వాల ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)పోలీసింగ్ అంటే కేవలం టెక్నాలజీ కాదు, అది నిబద్ధత, పట్టుదల, బాధ్యత. ఈ సత్యాన్ని మరోసారి ఘనంగా గద్వాల్ పోలీసులు నిరూపించారు. ఎలాంటి టెక్నికల్ ఎవిడెన్స్ లేకుండా, గద్వాల పట్టణంలో మాయమైన మైనర్ బాలికను మహానగరమైన హైదరాబాద్లో క్షేమంగా గుర్తించి రక్షించడం జరిగింది. గత గురువారం (09-04-2026) గద్వాల్ పట్టణంలో ఇంటిలో తల్లి మాటలకు అలిగిన కూతురు (ఒక మైనర్ బాలిక) ఇంటిని వదిలి వెళ్లిపోవడం, తల్లిదండ్రులు ఆవేదనతో పోలీసులను ఆశ్రయించడం, ఇదే ఈ కేసుకు ప్రారంభం. కానీ అక్కడినుంచి ఇది ఒక సాధారణ మిస్సింగ్ కేసుగా కాకుండా, మిషన్ రెస్క్యూగా మారింది. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు దిశానిర్దేశంతో వెంటనే స్పెషల్ టీం రంగంలోకి దిగింది.సీఐ టంగుటూరి శ్రీను నాయకత్వంలో ఎస్సై కళ్యాణ్ కుమార్, పి.సి.లు చంద్రయ్య, కిరణ్ కుమార్, రామకృష్ణ ల బృందం ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా ఆచూకీ కోసం పరిగెత్తింది. మొదట ఎలాంటి ఆధారాలు లేకపోయినా, గద్వాల్ బస్సు డ్రైవర్ చెప్పిన చిన్న లీడ్ను కూడా పెద్ద క్లూగా మలచడం,అదే నిజమైన పోలీసింగ్. అక్కడి నుంచి మహానగరం హైదరాబాద్లో మొదలైన ఆపరేషన్ ఒక యుద్ధంలా మారింది. మొబైల్ ట్రేస్ లేదు, డిజిటల్ ఆధారాలు లేవు,ఎక్కడ ఉందో తెలియదు, అయినా వెనక్కి తగ్గని పోలీస్ బృందం ప్రతి వీధిని, ప్రతి బస్టాండ్ను, ప్రతి మూలను వెతికింది. నిద్ర లేకుండా, విశ్రాంతి లేకుండా, ఒక్క లక్ష్యం,బాలికను సురక్షితంగా కనుగొనాలి,హైదరాబాద్లో లోకల్ పోలీసుల సహకారంతో వందలాది సీసీ కెమెరాలను గంటల తరబడి పరిశీలిస్తూ, చిన్న చిన్న కదలికలను కూడా వదలకుండా విశ్లేషిస్తూ చివరకు గమ్యం చేరుకున్నారు. ఆచూకీ లేని ఆ బాలిక అఫ్జల్ గంజ్ బస్టాండ్ పరిసరాల్లో కనిపించగానే, పోలీస్ బృందం మెరుపువేగంతో స్పందించి అక్కడికి చేరుకుని బాలికను క్షేమంగా అదుపులోకి తీసుకుంది. ఈ విజయానికి కారణం టెక్నాలజీ కాదు పోలీసుల అచంచల సంకల్పం.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్పెషల్ టీంను అభినందిస్తూ, వారి కృషి పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.మహానగరంలో కూడా తమ ప్రజలను కాపాడే శక్తి తమకు ఉందని వారు ఘనంగా నిరూపించారు. ఈ ఘటనతో గద్వాల్ పోలీసులపై ప్రజల నమ్మకం మరింత బలపడింది అని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం



ముధోల్, ఏప్రిల్ 15. విజన్ ఆంధ్ర.:ఇటీవలే ఎన్నుకోబడ్డ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గానికి బుధవారం మండల బీజేపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా అధ్యక్షులు సునీల్ జోందలే (ప్రజాపక్షం రిపోర్టర్ ), ఉపాధ్యక్షులు సోన్ కాంబ్లె రాహుల్ (తెలంగాణ వెన్నెల వాక్కు)రిపోర్టర్, కార్యదర్శి రమేష్ (ఆంధ్రప్రభ రిపోర్టర్), సంయుక్త కార్యదర్శి శరత్ (పోరు తెలంగాణ రిపోర్టర్) లను సన్మానించిన తధనంతరం సభ్యులైన మురళి గౌడ్(ప్రజాదర్బార్ రిపోర్టర్), మల్లేష్ (ప్రజాదర్బార్ రిపోర్టర్)జాదవ్ నాగేష్ (ప్రైమ్ న్యూస్ ఛానల్),బషీర్ (మున్సిఫ్ రిపోర్టర్ ),విజయ్ (విజన్ ఆంధ్ర రిపోర్టర్ )దుర్గాప్రసాద్(సూర్య రిపోర్టర్) లను సన్మానించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు సునీల్, సభ్యులు మాట్లాడుతూ నిస్వార్థంగా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు .నిరుపేదల సమస్యలను అధికారుల వరకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఐక్యంగా ఉండి తమ కార్యాచరణను ముందుకెళ్తామని పేర్కొన్నారు. తమకు అందరూ సహకారాలు అవసరమని వెల్లడించారు.అనంతరం బీజేపి నాయకులు మాట్లాడుతూ తమ విధికి వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుండి ఏదైనా పథకాలు ఏవైనా అందియ్యడానికి స్థానిక ఎమ్మెల్యే చొరవతో తప్పకుండా ప్రభుత్వ ప్రతి ఫలాన్ని చేకూర్చేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ధర్మపురి సుదర్శన్,తాటివార్ రమేష్,వరగంటి జీవన్,గ్రామ ఉప సర్పంచ్ సాయి, బీజేపి మండల సోషల్ మీడియా కన్వీనర్ దర్బార్ నరేష్,విట్టల్, దాతత్రి తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి జులుం: దాహార్తి తీర్చమంటే.. కనెక్షన్లే కట్ చేస్తారా?

### ఆరు నెలలుగా 'మురుగు' కష్టాలు.. ఫిర్యాదు చేస్తే అధికారుల వింత ప్రతీకారం! కుత్బుల్లాపూర్లో అధికారుల నిర్లక్ష్యం.. పనులు అడ్డుకున్న బాధితులు.



ఏకుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తే ఇక సామాన్యుల గతేమిటి? కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్-సుచిత్ర ప్రధాన రహదారి సమీపంలో ఉన్న పలు కుటుంబాల పరిస్థితి చూస్తే జలమండలి అధికారుల అరాచకం స్పష్టమవుతోంది. ఆరు నెలలుగా గుక్కెడు నీటి కోసం అలమటిస్తున్న బాధితులు, తమ గోడును వినిపిస్తే ఉన్న కనెక్షన్లనే పీకేసేందుకు సిబ్బంది సిద్ధపడటం ఇక్కడి అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా నిలుస్తోంది.

ఏమురుగు నీరే మాకు దిక్కా?

ఏసంజీవయ్య నగర్, పద్మా నగర్ ఫేస్-2, వాజ్పేయి నగర్ కూడలి ప్రాంతాల్లోని ఇళ్లకు గత ఆరు నెలలుగా మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. పైప్లైన్లు లీకేజీ కావడంతో.. ఎప్పుడైనా నీళ్లు వచ్చినా అవి పట్టుమని పది నిమిషాలు కూడా రావడం లేదు. దురదృష్టవశాత్తూ ఆ వచ్చే కొద్దిపాటి నీరు కూడా మురుగు, పురుగులతో నిండి ఉండటంతో స్థానికులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కలుషిత నీరు తాగి చిన్నారులు, వృద్ధులు ఆసుపత్రుల పాలవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం.

ఏపరిష్కారం అడిగితే.. శిక్ష వేస్తారా?

సమస్య తీవ్రతను తట్టుకోలేక స్థానికులు అధికారులను ఆశ్రయిస్తే, అక్కడ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రదర్శించిన తీరు విస్తుగొలుపుతోంది. లీకేజీని అరికట్టి, పైప్లైన్ను శుభ్రం చేయాల్సిన సిబ్బంది.. ఫిర్యాదు చేసిన వారికే చుక్కలు చూపిస్తున్నారు. ఏకంగా ఉన్న నీటి కనెక్షన్లను కట్ చేసి, 'డమ్మీ' వేసి శాశ్వతంగా నీరు రాకుండా చేసేందుకు ప్రయత్నించారు. అంటే "నీరు రావట్లేదని చెబితే.. అసలు కనెక్షనే ఉండకూడదు" అనే తరహాలో అధికారుల తీరు ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మొండి వైఖరిని గమనించిన కాలనీవాసులు ఏకమై పనులను అడ్డుకున్నారు.

నడిరోడ్డుపై మృత్యుకుహరం!


ఏకేవలం నీటి సమస్యే కాదు, అధికారుల నిర్లక్ష్యం రోడ్డుపై నడిచే వారి ప్రాణాల మీదకు తెస్తోంది. నెల క్రితం తవ్విన 4 అడుగుల లోతైన గుంతను అలాగే వదిలేశారు. కనీసం రక్షణ బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారు.

ఏస్థానికుల డిమాండ్:"మేము పన్నులు చెల్లిస్తున్నా మాకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. ఫిర్యాదు చేస్తే కక్ష సాధింపులకు దిగుతున్నారు. తక్షణమే పైప్లైన్ బాగు చేసి, స్వచ్ఛమైన నీరు అందించాలి. ప్రమాదకరమైన గుంతను పూడ్చివేసి మా ప్రాణాలు కాపాడాలి."

ఏస్పందించాల్సిన ఉన్నతాధికారులు:

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కిందిస్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని 'విజన్ ఆంధ్ర' డిమాండ్ చేస్తోంది. తక్షణమే స్పందించి ఆ ఏడు కుటుంబాల దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## జోనల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కమిషనర్ జి సృజన ఐఏఎస్ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 15: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సిఎంసి కమిషనర్ జి సృజన ఐఏఎస్ బుధవారం జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేఐఏఎస్., ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ (ఖదీణ), యూసీడీ (ఖజణ) విభాగాల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలోని ముఖ్య అంశాలు:గడువులోగా పనులు పూర్తి: ప్రస్తుతం కొనసాగుతున్న పనులన్నింటినీ '99 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా జూన్ 2అ, 2026 లోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. కనీసం 190 పనులను ఈ గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.రోడ్ల నిర్వహణ: జోన్లోని అన్ని రోడ్లకు ఎండ్-టు-ఎండ్ కార్పెటింగ్ చేయాలని, ఎక్కడా గుంతలు లేకుండా జూన్ 2 లోపు మరమ్మతులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు.మురుగునీటి కాలువల పూడికతీత: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ చివరి నాటికి జోన్ అంతటా పూడికతీత పనులు (ణవంఅశ్రీఅఅస్త్ర) పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం: వీధి దీపాల సమస్యలపై అసిస్టెంట్ ఇంజనీర్లు తక్షణమే స్పందించాలని, ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ఆస్తుల వివరాలు: క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ఖాళీ స్థలాలకు 10 రోజుల్లోపు హద్దులు (దీశీబఅఋతీఎ టఱ×ఖఅశీఅ) ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరిశుభ్రత & దోమల నివారణ: చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు మే చివరి నాటికి పూర్తి కావాలని, దోమల నివారణకు ప్రతి 10 రోజులకు ఒకసారి ప్రతి ప్రాంతంలో ఫాగింగ్/స్ప్రేయింగ్ జరిగేలా షెడ్యూల్ రూపొందించాలని కమిషనర్ తెలిపారు.జంక్షన్ల అభివృద్ధి: జంక్షన్ల సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (జూ=) నిధులను వినియోగించుకోవాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## పనులు పరిశీలించిన. కలెక్టర్



భూపాలపల్లి జిల్లా 15 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)సరస్వతి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్ మరియు మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, పార్కింగ్ సదుపాయాలు మరియు ఘాట్ పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ రవీంద్ర నాథ్,దేవస్థానం ఈఈ మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 14; (విజన్ ఆంధ్ర ప్రతినిధి శ్రీరంగం విజయకుమార్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మరియు ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను మరియు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ ఏడీసీపీ షమీర్, సి ఎస్ డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతురావు, ఆర్ఐ లు రామారావు, వీరలింగం, అనిల్, నాగరాజు రెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, బి.డి టీమ్ సభ్యులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ కార్యాలయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఈ నెల 18న హైదరాబాదులో జరిగే ఉద్యమకార ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి మందల రవీందర్ రెడ్డి



భూపాలపల్లి జిల్లా 15 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) ఈ సందర్భంగా మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్.తో హైదరాబాద్ తార్నాక మర్రి చెన్నారెడ్డి భవన్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ అలాగే ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, హెల్త్ కార్డులు మొదలైన అన్ని డిమాండ్లు నెరవేర్చాలి అన్నారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు విచ్చేస్తున్నందున మన హక్కుల సాధన కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగాతెలంగాణ ఉద్యమకారులు స్వచ్ఛందంగా తరలి రావాలన్నారు.

## రోడ్డు ఇలా... ప్రయాణం సాగేదెలా...

మాడ్గుల : మాడ్గుల మండలం తోడేలు గుండు తండా నుంచి సంద్రల్ గడ్డ తండా కలకొండ గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్లు ఉన్న బిటీ రోడ్డు కంకర తేలి తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు ఆయా తండాల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఇలా ఉంటే ప్రయాణం చేసేది ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై గుంతలు, కంకర తేలడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు వారు వాపోయారు. మారుమూల ఈ తండాలలో ప్రమాదాలు సంభవిస్తే మాడ్గుల మండల కేంద్రానికి, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రమాద బాధితులను తరలించే లోపే మృత్యువాత పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కలకొండ నుంచి ఈ తండాల మీదగా బీటీ రోడ్డు మంజూరు చేసి అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శిలాఫలకం వేసి టెండర్ ప్రక్రియ పూర్తిచేసిన సంబంధిత కాంట్రాక్టర్ తనకు గిట్టుబాటు కాదనే నెపంతో ఇప్పటివరకు ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి ఈ బిటి రోడ్డును రెన్యువల్ చేసి వాహనదారుల, ఆయా తండాల గిరిజనుల ఇబ్బందులు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులే మార్గదర్శకులు

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ

## కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర)రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవగాహన కీలకమని, ముఖ్యంగా విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు."రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదా నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల్లో పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖర శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోటురంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భారీ నిరసన ప్రదర్శన

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర బి జె పి, ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ( ఎన్ఐఏ) పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, జి రామయ్య డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూట రంగారావు గారి మీద పెట్టిన అక్రమ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోబుధవారం ఖమ్మంలో స్థానిక ప్రవీణ్ గ్రౌండ్ నుండి వైరా రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ,బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అధినేతలైన అమిత్ షా, మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కలిగివున్నాదని ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులను ఇస్తున్నారనివారు విమర్శించారు. బి జె పి, ఆర్ ఎస్ ఎస్ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలు, మారనకాండలను ప్రశ్నించి, వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను మనిషి వేస్తున్నందుకు, తుడిచిపెడుతున్నందుకు, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరస్తు నందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని ఆమె విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్ను లను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు



కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్న దని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా,వరవర రావు, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే,న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ విప్లవ పార్టీఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర పద్ధతులలో నోటీసులను బనాయిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న జన్మకారులను ఉద్యమాలను చూసి, దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంగానీ పోటు రంగారావు కానీ హింసకు వ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ, ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో, దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాదని లాంటి కుట్టపూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ప్రేమిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సి.వైపుల్లయ్య, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సిరో మణి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శివలింగం,బందెల వెంకయ్య ఏ వెంకటరెడ్డి,ఖమ్మంజిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు,ఎస్ కె లాల్ మియా, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులుగంటా శ్రీనివాసరావు, తిమ్మిడి హన్మంతరావు తదితరులు ప్రసంగించారు. బీరెల్లి లాజర్, కె శ్రీనివాస్ ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి పి శోభ, సహాయ కార్యదర్శి బల్లె పల్లి వెంకటేశ్వర్లు ప్రదర్శన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి కేలోతు లక్ష్మణ్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్, పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి లక్ష్మణ్, వి వెంకటేష్, హరిచంద్ర ప్రసాద్, కారేపల్లి, కామేపల్లి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, కల్లూరు పెనుబల్లి మండల కార్యదర్శి కే పుల్లారావు, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ నాయకులు పాశం అప్పారావు, పాలేరు డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి,కుర్ర వెంకన్న, వీర్ల వెంకట అప్పారావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, విజయ్ ఖమ్మం డివిజన్ నాయకులు తే జా నాయక్ ,కూరాకుల నరసయ్య, కల్లూరు డివిజన్ నాయకులు కొండే వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ నాయకులు జి శివా,ఎస్ కె జానీ,గుణగంటి వీరబాబు,అవిరేణి వెంకన్న, ఎస్ కె సత్తార్ మియా, ధరావత్లక్ష్మణ్,ప్రసాద్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు రాజీ లేదు

## గడువులోపు పూర్తి చేయాలి: కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర)ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను ఆమె సమగ్రంగా పరిశీలించారు.గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు.లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఖర్చులు, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, లేబర్ చార్జీలపై వివరాలు తెలుసుకున్నారు. అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, స్వయంగా నిర్మాణ పనుల్లో పాల్గొనడం ద్వారా ఖర్చులను తగ్గించుకుంటున్న విధానాన్ని అభినందించారు.ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలు, ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, మిగిలిన ఇళ్లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, లబ్ధిదారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జెప్టోలో ఆర్డర్.. క్యాన్‌లో ఆయిల్‌కు బదులు వాటర్ రావడంతో ఖంగుతిన్న కస్టమర్

మేడిపల్లి: ఒకపక్క ప్రభుత్వం కల్తీ తయారీపై ఫుల్ సీరియస్‌గా ఉంటే, అక్రమదారులు తగ్గేది లే అంటూ కల్తీ ఫుడ్ తయారు చేస్తూనే ఉన్నారు. ఇదే కాక కొందరు ఒక అడుగు ముందుకు వేసి బ్రాండ్ వస్తువులను కల్తీ చేసి అమ్మేస్తున్నారు. అయితే తాజాగా ఆయిల్ విషయంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లో ఓ కస్టమర్ కంగుతినే సంఘటన చోటుచేసుకుంది. చెంగిచెర్ల, క్రాంతి కాలనీకి చెందిన శరత్ యాదవ్ బుధవారం ఉదయం, ఫ్రీడమ్ ఆయిల్ 5 లీటర్స్ క్యాన్ జెప్టోలో ఆర్డర్ పెట్టాడు. కొద్దిసేపట్లో డెలివరీ అయినా ఫ్రీడమ్ ఆయిల్ క్యాన్ ఓపెన్ చేసి చూశారు. అందులో నీళ్లు ఉండడంతో వినియోగాదారుడు కంగుతిన్నాడు. వెంటనే జెప్టో వాళ్లని సంప్రదించడంతో వాళ్లు ఎలాంటి సమాధానం చెప్పడం లేదని వాపోయాడు. ఫ్రీడమ్ ఆయిల్ ఒక బ్రాండ్ అని, మేము ఆర్డర్ పెడితే దీనిలో నీళ్లు రావడం ఏంటని వినియోగదారుడు ఆశ్చర్యానికి గురై, దీనిని ఎట్టి పరిస్థితుల్లో నేను ఉపేక్షించేది లేదని కస్టమర్ కోర్టులో కేసు వేస్తానని తెలిపాడు. అలానే పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తానని వినియోగదారుడు వెల్లడించాడు.

# ప్రాణ రక్షణకు ట్రాఫిక్ నియమాలే మార్గం

## రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులే మార్గదర్శకులు

## సీఐ డి ప్రతాప్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద బుధవారం టూ టౌన్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు."రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ ఐ మనీషా, హెడ్ కానిస్టేబుల్ లు, టూ టౌన్ పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## డిప్యూటీ సీఎం భట్టి

పెనుబల్లి, ఏప్రిల్ -15 (విజన్ ఆంధ్ర) పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట గ్రామంలోని పులిగుండల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్, వాటర్ ఫాల్స్, జంగిల్ సఫారీ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే, డి.ఎఫ్.ఓ. లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.కనకగిరి హిల్స్ అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పనుల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే కాలపట్టికను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.పర్యాటకులు ఈ ప్రాంతానికి సులభంగా చేరుకునే విధంగా





డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3 గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించిందన్నారు. అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వం ప్రారంభించి మిగిలిపోయిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, సాధ్యమైతే ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని, మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. మనకు అవసరమైన ఆక్సిజన్ చెట్ల నుంచే లభిస్తుందని, మనిషి అవసరాలకు ఉపయోగించే మంచం వంటి అనేక వస్తువులు కూడా చెట్ల నుంచే వస్తాయని తెలిపారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం, మంత్రులు ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు, నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు.మన చుట్టూ ఉన్న అందమైన ప్రకృతిని కాపాడేందుకు అధికారులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.

# గొట్టుముక్కల లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ నత్తి సంజీవ్

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 15 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నత్తి సంజు మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అట్టి నిధుల ద్వారా గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారం తో నిధులు మంజూరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, గొట్టిముక్కల గ్రామ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ




నారాయణపేట ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో బుధవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి మరియు అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.. రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణపేటరూరల్ ఎస్సై సతీష్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూఅరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు , విపత్తులు.. ఏ పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు.పడినచోట ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు.ప్రతి విద్యార్థి మీ తల్లిదండ్రులకు ప్రయాణం చేసేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ ఉపయోగించుకోవాలని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హెచ్ భాను ప్రకాష్ నిర్మల మధుసూదన్ నర్సింలు మంగళహెడ్ కానిస్టేబుల్ ఆనంద్ మల్లికార్జున్ గౌడ్ పోలీస్ కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారుచీజ్2 విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేస్తున్న రూరల్ ఎస్సై

# జిల్లాలో సెల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్:కె. హరిత ....

విజన్ ఆంధ్ర ..ఆసిఫాబాద్ ...ఏప్రిల్ 15 .ఆసిఫాబాద్ జిల్లాలో సెల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేసి మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సమావేశ మందిరంలో బి.ఎస్.ఎన్.ఎల్, ఎయిర్టెల్, జియో,టి ఫైబర్ టవర్ల నిర్మాణాలు, స్థల ఎంపిక పై సంబందిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్. డి. ఓ లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ భారత్ నిధి కింద బి.ఎస్.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో 24 టవర్లు మంజూరయ్యాయని అన్నారు. వీటికి వెంటనే స్థలాల ఎంపికను చేపట్టాలన్నారు. ఇప్పటికీ స్థలం ఎంపిక పూర్తయిన వాటిలో టవర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్, బీ.ఎస్.ఎన్.ఎల్ అధికారులు, జాయింట్ సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలన్నారు.ఎయిర్టెల్, జియో సంస్థల టవర్ల నిర్మాణాలు పూర్తి చేసి మారుమూల గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు అందించాలన్నారు. టీ ఫైబర్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో ఇంటర్నెట్ సేవలు అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డి.పి.ఓ బిక్షపతి, ఎస్,ఈ .ఎన్. పి.డి.సి.ఎల్ జాడి ఉత్తం, ఈ ఈ పి ఆర్ ధర్మేందర్, ఈ ఈ మిషన్ భగీరథ సిద్దిఖ్, బి.ఎస్.ఎన్.ఎల్, ఎయిర్టెల్, జియో, టిఫైబర్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర )కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. నాయకులు మాట్లాడుతూ యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల దేశీయ రైతులు, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం లభించి, స్థానిక ఉత్పత్తులు మరియు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, యూఎస్ ట్రేడ్ డీల్‌ను వెంటనే పునర్విమర్శించాలని డిమాండ్ చేశారు. ఈ సత్యాగ్రహ దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి జాతీయ యువజన కార్యదర్శి రోషిణి జైస్వాల్,కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ ఉ మారాణి విచ్చేసి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాస్,సర్దార్,ఇమ్రోజ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ జిల్లా కార్యదర్శులు అజ్మత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యల్ పి జి గ్యాస్ కొరత లేదు ఇంటి వద్దకే సరఫరా

### - జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో.(ఏప్రిల్ 15) : జిల్లాలో యల్ పి జి వంట గ్యాస్ కొరత లేదని, ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు . బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఎల్పిజి సరఫరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి లతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన వంట గ్యాస్‌ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్,. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత రాకుండా యల్ పి జి సరఫరా కొనసాగించాలని సూచించారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా సరిపడా స్టాక్ ను నిర్వహించడంతో పాటు అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు . అలాగే గ్యాస్ ఏజెన్సీలు అవసరమైన స్టాక్‌ను ముందుగానే సమకూర్చుకుని, వినియోగదారుల నిజమైన బుకింగ్‌లను కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (ఇంచార్జ్ ) రాజేశ్వర్ ,రవాణా శాఖ అధికారిణి అరుణ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, డి ఎల్ ఎం ఓ ఎం అనిల్ కుమార్ , ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పి.ప్రతాప్ రెడ్డి, జె.మురళీధర్ రెడ్డి, వై.వినోద్ కుమార్, పోలీస్ శాఖ అధికారులు , సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు .

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం..

### సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం..

### పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జే వీరయ్య యాదవ్..

సూర్యాపేట ఏప్రిల్ 15:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జే వీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్ధెల్లి అరుణ క్రిష్ణ, బంటు క్రిష్ణ, చల్లా చంద్రశేకర్, రాపర్తి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుందర్‌రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మాచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామక్రిష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రవణ్ కుమార్, బొడ్డు నాగరాజు, వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్, మాదగాని వేణు, కందుల నాగరాజు, ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లికార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాదవ్, కొండ్లి క్రిష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి, కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్స చంద్రశేఖర్, గిరిష్ కుమార్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవిందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి తోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ లో పనిచేసే ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేయాలి



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు జరిగే విద్యుత్ ఎంప్లాయిస్ "నిరవధిక సమ్మె" శిబిరాన్ని టి యు సి ఐ కార్మిక సంఘం టి యు సి ఐ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబదాస్ కాశీనాథ్ లు బుధవారం సందర్శించి, సమ్మె కు టి యు సి ఐ కార్మిక సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా "కారంటోల సమ్మె" కు ప్రజలు, విద్యుత్ వినియోగ దారులు, మేధావులు, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు . తోటి కార్మికులు గత 20-25 సంవత్సరాల నుండి కార్మికులు చాలి చాలని తక్కువ జీతాలతో విద్యుత్ శాఖలో పనిచేస్తున్నారు. శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. శ్రమ దోపిడీకి గురువుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తున్నామని నమ్మించి మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న విద్యుత్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు . టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ లు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు . కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా "కంట్రాటీకరణ "విధానాన్ని ప్రపంచ బ్యాంకు కు తలొగ్గి భారతదేశంలో అమలు చేస్తుందన్నారు . కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు వ్యతిరేకించాలన్నారు . వెంటనే ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేసే ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు . లేని పక్షం లో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నీలి దామోదర్, వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

చీజ్3 సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న కాశీనాథ్

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

కొమురవెల్లి : వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కొమురవెల్లి, గౌరయపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల స్థానిక రైతులు తమ తమ వడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుందఅన్నారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ,సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ దివ్య,ఎంపీడీఓ లక్ష్మప్ప, సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, నాయకులు గిసా బిక్షపతి, సిలివేరు సిద్దప్ప, గొల్లపల్లి కిష్టయ్య, తలారి కిషన్, సార్ల కిష్టయ్య, ఐకేపీ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి



సూర్యాపేట ఏప్రిల్ 15:(విజన్ ఆంధ్ర)ప్రయాణ సమయంలో తల్లితండ్రులు రోడ్డు నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తల్లితండ్రులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజు సూర్యాపేట పట్టణం లో గల సిటీ టాలెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ హాజరయ్యారు. రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి పట్టణ సి ఐ వెంకటయ్య, సూర్యాపేట ఎసిపి ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు. రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో కలలు ఆశలు పెట్టుకుంటారని వీటిని నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నదని అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే రహదారులపై ప్రమాదాల సంభవించి మృత్యువాత పడతారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే టప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎసిపి ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, విద్యా సంస్థల యాజమాన్యం కరెస్పాండంట్ ప్రకాష్, ప్రిన్సిపాల్ మురళీదర్, పోలీస్, ఆర్టీవో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సప్లమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర ) : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్ అన్నారు. 2026 ఏప్రిల్ 15 బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలలో ప్రతి సబ్జెక్టులో 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 20వ తేదీ లోపు ఇంటర్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ప్రిన్సిపాళ్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భం గా మార్చి నెలలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఉపన్యాసకులు విద్యార్థులకు తగు మార్గదర్శనం చేసి ఉత్తమమైన ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం కళాశాలల వారీగా ఫలితాలను సమీక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి ప్రిన్సిపాళ్లు, ఉపన్యాసకులు కృషి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు రూపాలక్ష్మి ,నరసింహారెడ్డి,బుచ్చిరెడ్డి,సురేశ్వర స్వామి,స్వర్ణ లత , రోజా రాణి, వసంత,తాండూర్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మల్లయ్య ఉపన్యాసకులు చంద్రశేఖర్, రాములు ఆఫీస్ సిబ్బంది సలీమా బేగం, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు. లిఈ నెల20వ తేది లోపు పరీక్ష ఫీజు చెల్లించండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 20వ తేది లోపు పరీక్ష ఫీజు చెల్లించేలా సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు సంబంధిత కళాశాలలో పరీక్ష ఫీజు ఈనెల 20వ తేదీ లోపు చెల్లించాలన్నారు.

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

### -నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్ గౌడ్




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన నక్క సరిత - లక్ష్మీ నరసింహులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు . లబ్ధిదారు కుటుంబానికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశ బోయిన శ్రీనివాస్. దోమకొండ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు. రాజు, భాస్కర్ రెడ్డి, ముత్యం గౌడ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీన నిర్వహించే మండల సభలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ హేమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 15 ఏప్రిల్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమ నిర్వహణలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించే మండల సభలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా మరియు మండల అధికారులు విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారుబుదవారం సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ఏప్రిల్ 16 తేదీన నిర్వహించే మండల సభ ఏర్పాట్ల గూర్చి అందరూ జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఎంపిడిఓ, తహసిల్దార్, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, అగ్రికల్చర్, హౌసింగ్ పంచాయతీ రాజ్ ఏఈలు, ఏపిఎం, ఐసిడిసి ఇతర శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఏప్రిల్ 2 న గ్రామసభలనువిజయవంతం చేశారని అలాగే ఏప్రిల్ 16 వ తేదీన మండల సభల నిర్వహణ ఏర్పాట్లు సైతంపగడ్బందిగా చెయ్యాలని తెలిపారు. మండల సభల ఏర్పాట్లు, నిర్వహణ పూర్తి బాధ్యత ఎంపీడీఓ లదే మండల వివిధశాఖలఅధికారులందరితో కో- ఆర్డినేట్ చేసుకుని ప్రభుత్వ పథకాల అమలు గూర్చి మండల స్థాయిలో మంచి పోటో ఎక్సిబిషన్ ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో థీమ్ కి కేటాయించారు. ఈ వారం థీమ్ అరైవ్- అలైవ్ గూర్చి రవాణా, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ మరియు థీమ్ యొక్క ఉద్దేశం గూర్చి సభలో చర్చించాలని ఆదేశించారు. ఈ మండల సభల గూర్చి స్థానిక ఏంపి, ఏంఎల్ఎ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండలప్రజాప్రతినిధులను, అధికారులకు ఆహ్వానం అందించాలి. జిల్లా అధికారులు మీకు కేటాయించిన మండలాల్లో మండల సభలు నిర్వహణ ఏర్పాట్ల గూర్చి ఈ రోజు ముందస్తు సమావేశాలు నిర్వహించాలనీ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరా మహిళ శక్తి బ్యాంక్ లింకేజి, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ లో చేపట్టిన పనులు, సన్నబియ్యం పంపిణీ, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారుల నంబర్ మరియు ప్రభుత్వం అందజేసిన నిధుల గూర్చి తెలపాలి. అలాగే ప్రభుత్వ పథకాల అమలు గూర్చి స్టాల్ లను ఏర్పాటు చేసుకోవాలి. అలాగే నాచురల్ ఆర్గానిక్ ఫామింగ్ గూర్చి మీ మండలంలో ట్రైనింగ్ ఇచ్చిన అధికారులను వారిని పిలుచుకుని సభలో దాని గూర్చి ప్రజలకు తెలపాలని, అలాగే పంట మార్పిడి గురించి తెలియజేయాలని ఆదేశించారు. మండల కేంద్రాల్లో అనుకూలమైన ప్రదేశంలో సిట్టింగ్ అరేంజ్మెంట్, ఆడియో మైక్ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్, బ్యానర్స్ లు ఏర్పాట్లు, పబ్లిసిటీ మెటీరియల్ జిల్లా అధికారులు అందజేస్తారని తెలిపారు. ఈ సభలో 16 వ తేదీన ఉదయం 10 గంటలకు సభ మొదలు పెట్టాలని, ఎజెండా ఐటమ్స్ వెల్ కం అడ్రస్, తెలంగాణ గీతం, వివిధ పథకాల అమలు గూర్చి ఆయా మండల అధికారులు బ్రీఫ్ గా మాట్లాడాలి. మీరు చేసిన ప్రోగ్రామ్ గురించి మొత్తం ప్రక్రియ డాక్యుమెంట్ చెయ్యాలని ఆదేశించారు. జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయబోయే కొత్త పథకాల గూర్చి మీ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారుఏప్రిల్ 2 రోజున తీసుకున్న పలువురు అందజేసిన ఫిటిషన్ లను వెరిఫై చేసి వాటిని పరిగణనలోకి తీసుకొని వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. అలాగే మండల సభల్లో ప్రజలు ఏదైనా పిటిషన్లు ఇచ్చిన స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మండల సభలను మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో ఒక పండుగ వాతావరణంలో విజయవంతంగాజరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, లక్ష్మీ కిరణ్, జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిడబ్లుఓ శారద, ఇరిగేషన్ ఈ ఈ తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ ను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని ఎస్ ఏ ఐ సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (యు-18) ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది. అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఐకేపీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

లింగాల గణపురం ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోతెలంగాణ మాజీ ఉ పముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం .జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఐకేపీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాణిక్యపురం,నాగారం,సిరిపురం,జీడికల్,రామచంద్రగూడెం,కొత్తపల్లి గ్రామాలలో ప్రారంబించారుఈ కార్యక్రమల లో ఎాపీ



అధికారులు, జజ లు,ూజూ లు,ఆయా గ్రామ సర్పంచ్ లు,జిల్లా, మండల నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు,మండల సమన్వయ కమిటీ సభ్యులు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు,యువజన నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు భద్రతే ధ్యేయం.. 'అరైవ్ అలైవ్' సార్థకం

## ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నాగవరం రవాణా శాఖ కార్యాలయం (ఆర్టీఓ)లో ఆటో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు రోడ్డు నియమాల అమలు అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టీ ఓ మానస, సంబంధిత అధికారులు, రవాణా శాఖ సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అబార్షన్ కేసులపై నిఘా ఉంచండి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో అబార్షన్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కేసు వెనుక ఉన్న కారణాలు, చోటుచేసుకునే ప్రాంతాలపై సమగ్ర పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గోపాలపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈడీడీ డెలివరీ రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు మరియు అబార్షన్ ల వివరాలపై విచారణ చేశారు. అబార్షన్ కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. అబార్షన్ ల కారణాలు, అవి ఎక్కడ జరుగుతున్నాయి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవల కోసం అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు ఫైల్ రూపంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. మహిళలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలికపాడులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన గోపాలపేట మండలం పొలికేపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల విడుదలకు సంబంధించిన విషయాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన 35 ఇళ్లలో 34 ఇళ్లు గ్రౌండింగ్ పూర్తి కాగా, 3 ఇళ్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు తదుపరి దశలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ నమూనా ఇల్లు పరిశీలన తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ శైలి మరియు ఇతర వివరాలను తెలుసుకున్నారు. హౌసింగ్ పీడీ మాట్లాడుతూ, ఈ భవనం త్వరలో అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) కార్యాలయంగా ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో సెన్సస్ (జన గణన ) ప్రక్రియపై అధికారులతో సమావేశమైన కలెక్టర్ వేగంగా హెచ్ ఎల్ బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ ) గుర్తించి, డిమార్కెషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ విటోభా, సీపీ ఓ హరికృష్ణ, తహసీల్దార్ తిలక్, వైద్య అధికారులు ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రేపటిలోగా 'హెచ్‌ఎల్‌బీ' డిమార్కేషన్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి జనగణన ప్రక్రియలో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, హెచ్ ఎల్ బీ డిమార్కేషన్ పనులను రేపటిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్‌పీఎస్‌ఓలతో జనగణనలో భాగమైన హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్‌ఎల్‌బీ) క్రియేషన్ ప్రక్రియపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, హెచ్‌ఎల్‌బీ డిమార్కేషన్ పనులను రేపటిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అందరూ అధికారులు నిర్దేశిత గడువులోగా డిమార్కేషన్ పూర్తి చేయాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ డిమార్కేషన్‌కు సంబంధించిన ప్రింట్ కాపీలను ఫీల్డ్‌లోకి వెళ్లే ఎన్యూమరేటర్లకు అందజేయాల్సి ఉంటుందని సూచించారు. పనులు సమర్థవంతంగా, సమయపాలనతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖిమ్యా నాయక్, సీపీఓ హరి కృష్ణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పి. ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

## శుభాకాంక్షలు తెలిపిన పాలమూరు బార్ అసోసియేషన్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర జిల్లా కోర్టు మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి గా పి. ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలమూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ. న్యాయవ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి డబ్బుల నర్సింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ట్రెజరర్ రాజు గౌడ్, లైబ్రరీ సెక్రటరీ ప్రభావతి, స్పోర్ట్స్ సెక్రటరీ రఘు కుమార్, కల్చరల్ సెక్రటరీ శశి బాబు, మీడియా సెల్ రిప్రెసెంటేటివ్ శ్రీశైలం కార్యవర్గ సభ్యులు విష్ణు వేద, మహేష్ కుమార్, వంశీ కృష్ణ, మురళి మోహన్, జ్యోతి, తాహేర్ న్యాయవాదులు ఉన్నారు. న్యాయవాదులు మరియు న్యాయవ్యవస్థ మధ్య సమన్వయంతో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని ఆకాంక్షించారు.

# పిల్లల ప్రాణ రక్షణలో నిర్లక్ష్యం తగదు

## డీసీఆర్‌బీ డీఎస్పీ ఏ. బాలాజీ నాయక్



వనపర్తి,విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలీవ్ ' రోడ్డు భద్రత వారోత్సవాల" లో మూడవ రోజు సందర్భంగా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజపేట పోలీస్ పెట్రోల్ బంక్ సమీపంలో, డిసిఆర్బి డిఎస్పీ ఏ. బాలాజీ నాయక్, వనపర్తి రూరల్ ఎస్సై, హృషికేష్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించి, భద్రత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. హ్యూమన్ చైన్ ప్రజల్లో గట్టి సందేశం చేతులు కలిస్తే మార్పు ఖాయం విద్యార్థులు, పోలీసులు, వాలంటీర్లు కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది కేవలం ట్రాఫిక్ నియమాలు పాటించడం మాత్రమే కాదుడ అది మన కుటుంబాల ఆనందాన్ని కాపాడే జీవన విధానం. ఒక్క క్షణం నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు జీవితాంతం బాధను అనుభవిస్తున్నారని, హెల్మెట్, సీటుబెల్ట్ వంటి చిన్న జాగ్రత్తలు మన ప్రాణాలను రక్షించే పెద్ద ఆయుధాలు. ప్రతి తల్లిదండ్రి, ప్రతి డ్రైవర్, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి ట్రాఫిక్ నియమాలను పాటించాలి. పిల్లలు మన భవిష్యత్తు వారి భద్రత మన చేతుల్లోనే ఉంది. వారి కోసం అయినా మనం నియమాలను కచ్చితంగా పాటించాలని 'అరైవ్ అలీవ్' అంటే కేవలం గమ్యస్థానానికి చేరుకోవడం కాదుడమన కుటుంబాల వద్దకు సురక్షితంగా తిరిగి చేరుకోవడం. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా డ్రైవ్ చేస్తేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించగలం అని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని డిఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రూరల్ ఎస్సై రిషికేష్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల రాజపేట్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం వర్క్ షాప్‌లో ఘనంగా ఈద్ మిలాప్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర) సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో బుధవారం ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్ హెచ్.ఓ.డి జే. క్రిస్టఫర్ నాయకత్వంలో, ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా అధ్యక్షతన ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎం. నరసింహారావు, జీఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ & ఎం) సూర్యనారాయణ రాజు, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ ప్రతినిధులు, అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు హాజరయ్యారు. విశిష్ట అతిథి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ రంజాన్ మాస ప్రాముఖ్యతను వివరించారు. ఉపవాసం, దానం, మానవతా విలువలు ఈ పవిత్ర మాసానికి ప్రత్యేకతలని పేర్కొన్నారు. నిజమైన భక్తి అనేది మానవత్వంలోనే ఉందని, మతాల పేరుతో విభేదాలు సృష్టించకూడదని సూచించారు. జీఎం ఎం. నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులు కుల, మత భేదాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. "మనమంతా బాగుండాలి" అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఇతర వక్తలు కూడా రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, పొరుగువారితో సత్సంబంధాలు, మానవతా విలలు పాటించడం ద్వారా నిజమైన భక్తి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ కార్మికులు లిసి పండుగలను జరుపుకుంటూ మత సామరస్యాన్ని చాటుతున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులకు షీర్ కుర్మా పంపిణీ చేసి, అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, సిబ్బంది, కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అరైవ్ అలైవ్ లో భాగంగా విద్యార్థులతో మానవహారం

## , -- రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

## -- జిల్లా ఎస్పీ డి.జానికి



అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల, పోలీస్ లైన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అతి వేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే చిన్న వయస్సు నుండే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, వారు బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న రోడ్డు భద్రత నియమాలను తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా తెలియజేసి, వారితో చర్చించి, తూచా తప్పకుండా పాటించేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించబడింది. రోడ్డు భద్రతపై జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలిరెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించాలినాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలిఅతి వేగంతో వాహనం నడపకూడదుమద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదుడ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలిపాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలిజిల్లా పోలీసుల "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని, రోడ్డు భద్రతను జీవితంలో భాగంగా మార్చుకోవాలని జిల్లా ఎస్పి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ యజాదుద్దీన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గద్వాల బాలిక అదృశ్యం కేసు సుఖాంతం

గద్వాల క్రైమ్ : గద్వాల పట్టణ కేంద్రంలో గత ఆరు రోజులుగా కలకలం రేపిన మైనర్ బాలిక అదృశ్యం కేసు ఎట్టకేలకు సుఖాం తమైంది. కనిపించకుండా పోయిన బాలిక హైదరాబాద్‌లోని అఫ్జల్ గంజ్ బస్టాండ్‌లో క్షేమంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో గత వారం రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో అటు కుటుంబ సభ్యులు, ఇటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఆరు రోజుల క్రితం ఇంట్లో తల్లితో జరిగిన చిన్నపాటి మాట పట్టింపు కారణంగా సదరు మైనర్ బాలిక తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలోనే ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక నేరుగా హైదరాబాద్ చేరుకుంది. బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసుకున్న గద్వాల పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

# రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

**అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**ఆరు గ్యారంటీల అములుపై స్పష్టత కరువు**

**నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఉరుకునేది లేదు**

**బోడుప్పల్ సర్కిల్ సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




బోడుప్పల్,మార్చి 15(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో బుల్డోజర్ పాలన సాగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పల్లని కన్వెన్షన్ హాల్ లో మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల మధుకర్ లు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉప ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారీంటిలు,420 హామీలు ఎందుకు అమలు చేయాడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఉరుకునే సమస్యే లేదని కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ దక్షిణాది రాష్ట్రాల కోసం ఉద్యమాలు చేయడంలో ముందుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజా పాలన పేరుతో బుల్డోజర్ పాలన సాగుతుందని ఎక్కడ చూసినా పేదల ఇండ్లను కూల్చివేసే కార్యక్రమాలు సాగుతున్నాయని అన్నారు. ఎన్నికలలో సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు నేడు ఏలాంటి హామీలను అమలు చేయాడం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజల్లో స్పష్టమైన అభిప్రాయం పెరుగుతోందని వారు చెబుతున్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగా కేసీఆర్‌కు ప్రజల్లో బలమైన మద్దతు ఉందని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభిపూర్ రాజు,మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసి మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,మాజీ కార్పోరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి




మల్కాజిగిరి, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర):రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలుతీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. దీనికి సంబంధించి బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వేసవిలో ప్రజలకుసాధ్యమైనంత వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. ఉల్లిపాయ సలాడ్, ఉప్పు, జీలకర్రతో కూడిన పచ్చి మామిడి వంటి సాంప్రదాయ నివారణలు వడదెబ్బను నివారించగలవని సూచించారు. పిల్లలను లేదా పెంపుడు జంతువులను మూసి ఉన్న వాహనంలో ఎప్పుడూ ఒంటరిగా వదిలిపెట్టవద్దని, ఫ్యాన్లను వాడుతూ, తరచుగా చల్లటి నీటితో స్నానం చేయాలని సూచించారు. మీ ఇంటికి లేదా కార్యాలయానికి వచ్చే అమ్మకందారులకు మరియు డెలివరీ చేసేవారికి నీటిని అందించాలని, ప్రజా రవాణాను, కార్-పూలింగ్‌ను ఉపయోగించాలని, తద్వారా భూతాపాన్ని, వేడిని తగ్గించడానికి సహాయ పడుతుందని తెలిపారు. ఎండు ఆకులు, వ్యవసాయ వ్యర్థాలు మరియు చెత్తను కాల్చవద్దని సూచించారు. జలాశయాలను సంరక్షించండి వర్షపు నీటిని సేకరించే పద్ధతులను పాటించాలన్నారు. మీకు తల తిరుగుతున్నట్లు అనిపించినా లేదా అనారోగ్యంగా ఉన్నా, వెంటనే వైద్యుడిని కలవాలని లేదా మిమ్మల్ని వెంటనే వైద్యుడి వద్దకు తీసుకు వెళ్ళాలని సూచించారు. రేడియో వినండి, టీవీ చూడండి; స్థానిక వాతావరణ వార్తల కోసం వార్తాపత్రిక చదవాలని , టి-వెదర్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దాహం వేయకపోయినా కూడా, తగినంత నీరు త్రాగుతూ ఉండాలని, మూర్ఛ వ్యాధి లేదా గుండె, మూత్రపిండాలు లేదా కాలేయ వ్యాధులు ఉండి, ద్రవపదార్థాల పరిమితి గల ఆహారం తీసుకుంటున్న వారు, లేదా శరీరంలో ద్రవాలు నిలిచిపోయే సమస్య ఉన్నవారు, ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. మీ శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా ఉంచుకోవడానికి ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు తదితర ఇంట్లో తయారుచేసిన పానీయాలను తీసుకోవా లన్నారు. తేలికైన, లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. బయట ఉన్నట్లయితే, మీ తలను గుడ్డ, టోపీ లేదా గొడుగు తో కప్పి ఉండేలా చూసుకో వాలని, మీ కళ్ళను రక్షించుకోవడానికి సన్ గ్లాసెస్, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్ ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 గంటల నుండి 3:00 గంటల మధ్యలో ఎండ తగిలే ప్రదేశాలలోకి వెళ్లకూడదని, మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించాలని, కాళ్లకు చెప్పులు లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఎండ ఎక్కువగా సమయాల్లో వంట చేయడం మానుకో వాలని, వంట చేసే ప్రదేశానికి తగినంత గాలి వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలన్నారు. మద్యం, టీ, కాఫీ, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, గర్భిణీ స్త్రీలు, అనారోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులపై అదనపు శ్రద్ధ వహించాలని సూచించారు. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనెతో కూడిన ఆహారాన్ని తీసుకోకూడదని సూచించారు. కంప్యూటర్లు, వేడిని ఉత్పత్తి చేసే ప్రకాశవంతమైన లైట్ బల్బులను ఉపయోగించ రాదన్నారు. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం నెలకొన్న వేసవి కాలంలో ఎలాంటి విపత్తులు సంభవించకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు.

# సమన్వయంతో కేసులు పరిష్కరిద్దాం

**- బోర్డర్ పోలీసు అధికారు లతో కోఆర్డినేషన్ క్రైమ్ మీటింగ్**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ,కర్ణాటక రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో కేసులు పరిష్కరిద్దాం అని అధికారులు నిర్ణయించా రు.బుధవారం సరిద్దు కర్ణాటక రాష్ట్రంలోని రైచూర్ జిల్లా శక్తి నగర్ గెస్ట్ హౌస్‌లో రైచూర్ జిల్లా ఎస్పీ అరుణ్ గిరి ఆధ్వర్యంలో బోర్డర్ పోలీసు అధికారులతో సమన్వయ క్రైమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమా వేశంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన సరిహద్దు జిల్లాల పోలీసు అధికారులు, తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల, నారాయణపేట జిల్లాల ప్రతినిధులు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా తరఫున మక్తల్ సీఐ శ్రీ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ ఎస్.ఎం. నవీద్ హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో చట్టం,శాంతి భద్రతలు కాపాడేందుకు పరస్పర సమన్వయం ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య నేరస్తుల కదలికలను అరికట్టడం, నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం కోసం సమాచారం పంచుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రింది అంశాలపై విస్తృతంగా చర్చించారు. పరారీలో ఉన్న నేరస్తుల వివరాల పరస్పర వినిమయంఅమలు పై సమన్వయం మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం సమాచార మార్పిడి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంయుక్త చర్యలుగుర్తుతెలియని మృతదేహాల గుర్తింపు దొంగతనాలు మరియు ఇతర నేరాల నివారణకు ముందస్తు చర్యలుఅంతేకాకుండా, బార్డర్ ప్రాంతాల్లో జరిగే నేరాలపై తక్షణ సమాచార మార్పిడి కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి, నిరంతరం అప్డేట్స్ షేర్ చేసుకోవాలనినిర్ణయించారు. ఈ తరహా సమన్వయ సమావేశాలు సరిహద్దు ప్రాంతాల్లో నేర నియంత్రణకు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య సమన్వ యంతో పని చేయడం ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు

# రైతుల సమస్యలపై రోడ్డెక్కిన కల్వకుంట్ల కవిత

**- వికారాబాద్ లో రైతులకు మద్దతు తెలిపిన జాగృతి అధ్యక్షురాలు**

**- ధర్నా చెదరగొట్టేందుకు పోలీసుల లాఠీ చార్జ్**





వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్విక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల సమస్యల పరిష్కారం కోసం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నాకు దిగారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గరీబ్ నగర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. పరిగి మండల పరిధిలోని రాపోల్ గ్రామానికి చెందిన రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటున్నందుకు ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడ నిరసన చేపట్టారు. తరువాత ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సుమారు రెండున్నర గంటల పాటు నిరసన కొనసాగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ధర్నా సందర్భంగా రైతులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పలువురు రైతులు గాయపడ్డారు. ఈ సందర్భంగా కవిత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. భూమి సమస్యలు, పంట దిగుబడులకు కనీస మద్దతు ధరలు, సాగునీటి ఇబ్బందులు వంటి కీలక అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించే వరకు ధర్నాను విరమించబోమని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. రైతుల పక్షాన త్వరలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు కవిత సంకేతాలు ఇచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్టిఆర్ చౌరస్తా రాస్తా రోకో లో ఎండ తీవ్రతకు పడిపోయిన రైతు పద్మమ్మ. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, రాపోల్ ప్రాంత రైతులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై పాఠశాలల పాత్ర ఎంతో కీలకం; జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి .



వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్15(విజన్ ఆంధ్ర); రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాల సందర్భంగా బుధవారం వరంగల్‌లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిబీసీడీఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బుధవారం భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన భూగర్భ జలాల వినియోగం – సంరక్షణ పై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూగర్భజలాల భూగర్భ జలాల వివరములు,భూగర్భ జలాల లభ్యత, వినియోగం, వర్గీకరణ, గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరణ, నీటి సంరక్షణ నిర్మాణాలు నిర్వహణ పై కలెక్టర్ చర్చించారు. భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి మాట్లాడుతూ.. భూగర్భజలాల లభ్యత, వినియోగం, మండలాల వారీగా వర్గీకరణను, నీటి ప్రాముఖ్యతను తెలియజేశారు. వ్యవసాయానికి భూగర్భజల వనరులపై ప్రధానంగా ఆధారపడటం తగ్గించుకోవాలని పరిమితంగా వినియోగించుకోవాలని కోరారు. నీటిని సృష్టించలేం కానీ సంరక్షించుకోగలం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఇష్టారాజ్యంగా భూగర్భజలాల్ని వెలికితీయడం కాకుండా వాన నీటిని సాధ్యమైనంత వరకు భూమిలో ఎక్కువగా లోపలి ఇంకింప చేసే విషయాలపై దృష్టి పెట్టాలని నీటి సంరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నారాయణపేట జిల్లా క్రియాశీలక భూగర్భ జల వనరులు పుస్తకం విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, సీపీవో ఖాఫువాహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జీఎం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర గౌడ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు నరేష్, వెంకన్న పాల్గొన్నారు

## నూతన ఎస్సై లక్ష్మీనారాయణని సన్మానించిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర) : ఆత్మకూర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ లక్ష్మీనారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ల ఫోరం ఆత్మకూర్ మండల అధ్యక్షులు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతివార్డు మెంబర్ దుర్గం మల్లేష్ సీనియర్ నాయకులు కావటి స్వామి మాజీ జవాన్ ఆంబోజు అంజయ్య ఇంజమూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

**- ఇసుక అక్రమ రవాణా కు చెక్ పెట్టాలి.**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్ లతో పాటు రెవెన్యూ,వాటర్ షెడ్ పరిధిలోని చెక్ డ్యాం ల వద్ద నుంచి ఇసుక రవాణా చేసేందుకు అనుమతులు తప్పని సరి అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం గూగుల్ మీట్ ద్వారా జరిగింది. వీసీ హాల్ నుంచి కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, మిషన్ భగీరథ ఎస్. ఈ. రంగారావు, ఇరిగేషన్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఇరిగేషన్, నీటి జల వనరుల శాఖ ఏ డీ ని ప్రశ్నించారు. మాగనూరు మండలంలోని 5 ఇసుక రీచ్ లు, ఉట్కూర్ మండలంలో 2, మక్తల్ లో రెండు,ధన్వాడ గోటూరు, కొత్తపల్లి, లింగాల చేడ్ రీచ్ ల నుంచి ఇసుక రవాణా కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మైనింగ్ ఏడి వివరించారు. గుర్తించిన ప్రాంతాల నుంచి నిబంధనల మేరకు ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని, ఆయా ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి, పారదర్శక మైన నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఒకరిద్దరు తహసీల్దార్ల పనితీరు పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గూగుల్ మీట్ లో ఆయా మండలాల తహసీల్దార్లు, సిఐలు,ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన



మునుగోడు ఏప్రిల్ 15(విజన్ఆంధ్ర న్యూస్) : మండల పరిధిలోని పులిపలుపుల, జమస్తాన్ పల్లి గ్రామాలలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారిణి ఎస్. పద్మజ పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. మద్దతు ధర పొందటానికి రైతులు పాటించవలసిన సూచనలు రైతులు తమ పంటల్ని అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు ఇతర కొనుగోలు కేంద్రములకు తీసుకువెళ్ళే ముందుగానే నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదో సరిచూసుకోవాలనీ సూచించారు, ప్రమాణాలకు లోబడి ఉంటే వ్యాపారులు గానీ,కొనుగోలు చేసే సంస్థలు గానీ అట్టి సరుకుల్ని నిరాకరించడానికి అవకాశం ఉండదు. సరుకుల్ని నాణ్యత ప్రమాణాలకు లోబడి తయారు చేసుకోవడానికి రైతులు దిగువ సూచనలు పాటించాలనీ తెలిపారు, పంట కోశాక సరిగా ఆరబెట్టకపోతే గింజలకు తెగుళ్ళు సోకి, రంగు మారి పంట నాణ్యత తగ్గే ప్రమాదం ఉంది. కాబట్టి సరిగా ఆరబెట్టి ఆపైన నూర్చుకోవాలి రైతులు వరి కోసే ముందు హార్వెస్టర్ యొక్క స్పీడు ఎక్కువ పెట్టుకోవడం వల్ల తాలు గింజలు కొంతమేర అప్పుడే తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బ్లోయర్ల ద్వారా తాలు పట్టుకోవడం వల్ల మిల్లు దగ్గరికి వెళ్ళాక రైతులకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది, నేల మీద టార్పాలిన్ కానీ, ప్లాస్టిక్ సంచులు గానీ వేసి పంట నూర్చుకోవాలి నూర్పిళ్ళలో రాళ్ళు మట్టిపెడ్డలు, చెత్తా చెదారం వంటి వ్యర్థ పదార్థాలు చేరకుండా జాగ్రత్త వహించాలి, పచ్చి ధాన్యాన్ని తీసుకొని వచ్చి ఇబ్బంది పడొద్దు బాగా ఆరిన సరుకుల్ని మాత్రమే అమ్మకానికి తెచ్చుకోవాలి, 5. ధాన్యాన్ని అమ్మకానికి తెచ్చేముందు తాలుగింజలు, కల్తి గింజలు, పొల్లు, పొట్టు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకులో నాణ్యత పెరిగి, ఆశించినంత ధర రావడానికి అవకాశం ఉంటుంది కొనుగోలులలో ఉన్న ఇబ్బందులు మరియు మార్కెట్ 'రేటు' ను దృష్టిలో ఉంచుకొని అందరు రైతులు ఒకేసారి తమ ధాన్యాన్ని మార్కెట్కు తీసుకురాకుండా దశల వారీగా తెచ్చినచో మంచి ధర లభించి లాభమును పొందవచ్చును అని అన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



మునుగోడు ఏప్రిల్ 15(విజన్ఆంధ్ర న్యూస్) : మండల కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెనకాల వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సర్పంచ్ పాలకూరి రమాదేవి (నరసింహ గౌడ్) ఆరవ వార్డు మెంబర్ యాసరని దినేష్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. డ్రైనేజ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో.గ్రామపంచాయతీ పాలకవర్గం, వార్డ్ మెంబర్లు, సిబ్బంది, ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో.(ఏప్రిల్ 15 ) : జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో చేపట్టిన స్కూల్ కాంపౌండ్ వాల్స్ , పాఠశాలల మరుగుదొడ్లు, జీపీ బిల్డింగ్స్, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న పనుల ప్రగతి సంతృప్తికరంగా లేని చోట వెంటనే చర్యలు తీసుకోవాలని, పనుల్లో ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు . ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాలని అన్నారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ విభాగాల పనుల ప్రగతిపై వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల 17వ తేదీన టీజీఈ జేఏసీ పిలుపు -సామూహిక నిరసన కార్యక్రమం

**-రాష్ట్ర టీఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు మారం జగదీష్**



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 15) : రాష్ట్ర ఉద్యోగుల సమస్యలు పీఆర్సీ, సీపీఎస్, డీఏ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర టీఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు మారం జగదీష్ అన్నారు. బుధవారం నాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన నూతనంగా ఎన్నికైన రాష్ట్ర టీఎన్జీవో నాయకులకు సన్మానం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఆలస్యమవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో ఉద్యోగులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. ఇంకా, ఈ నెల 17వ తేదీన టీజీఈ జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జనరల్ సెక్రెటరీ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన హక్కులు, ప్రయోజనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవి కూడా ఉద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అలీ, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు నిర్మల రాజకుమారి గార్లకు కేక్ కట్ చేసి రాష్ట్ర, జిల్లా నాయకులు ఉద్యోగులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.టీఎన్జీవో ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవి కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర హెచ్ డబ్ల్యూ ఓ సంఘం అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు బలరాం జిల్లా ఉద్యోగులు, యాదవరెడ్డి,సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు అభినందనలు తెలిపారు.

## పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం...




కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 15.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్. పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్ష్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు,రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల అభివృద్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

**- కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి**

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ఫణిందర్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో గల మహిళా గ్రూప్ సభ్యులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫార్మ్ కుట్టించుటకు కావాల్సిన నైపుణ్యతను కల్పించుటకు జిల్లాలోని నారాయణపేట మక్తల్ కోస్గి మద్దూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన మహిళా గ్రూపు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని నారాయణపేటలో నిర్వహించారు . నాలుగు మున్సిపాలిటీ లకు సంబంధించిన 130 మంది మహిళా గ్రూప్ సభ్యులు యూనిఫార్మ్ కుట్టుటకు కావాల్సిన శిక్షణ శిక్షణ పూర్తి చేసుకున్నారు . ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న చైర్పర్సన్ శ్వేత సత్య యాదవ్ మాట్లాడుతూ మహిళలు పొందిన శిక్షణను ఉపయోగించుకొని ముందుకు సాగాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని, బ్యాంకు లింకేజీ ద్వారా వస్తున్న రుణాలను ఉపయోగించుకొని చిరు వ్యాపారాలు చేసి ముందుకెళ్లాలని కోరారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ ఎన్ మంజుల మహిళలు కేవలం కుట్టు మిషన్ల కాకుండా బ్యూటీ పార్లర్ నేర్చుకుని ఆ రంగంలో కూడా ఆర్థికంగా బలోపేతం కావచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి రాజేశ్వరి, మెప్మా ద్వారా శిక్షణ అందించిన ఏజెన్సీ ఆర్గనైజర్ సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు సాయికుమారి, మున్సిపల్ మేనేజర్ అజీమ్, రాజు, జ్యోతి ఆర్ పి లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీలు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 15ఏప్రిల్ విజన్ ఆంధ్ర : ప్రభుత్వ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని డి ఆర్ డి ఓ కార్యాలయం డిపిఓ కార్యాలయం పిడి హౌసింగ్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఆ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు దిశా ప్రజావాణి పెండెన్సీ ఎన్ఆర్ఈజీఎస్ ఆక్టివిటీస్ సెల్ఫ్ యాక్టివిటీస్ గ్రామపంచాయతీ లేఔట్లు పంచాయతీ కార్యదర్శుల డి ఎస్ ఆర్ నమోదు మరియు ఇందిరమ్మ గృహాల నిర్మాణం ఇంకా మొదలుకాని ఇందిరమ్మ గృహాలను వెంటనే నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు ఇట్టి తనిఖీలలో డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది డిపిఓ కార్యాలయ సిబ్బంది ఇందిరమ్మ గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం.ఏ. రషీద్‌కు 'డాక్టరేట్'

**- ఘనంగా సన్మానించిన తుంబూరి దయాకర్ రెడ్డి**



ఖమ్మం బ్యూరో , ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన ఎం.ఏ. రషీద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా, లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు.మంగళవారం ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రషీద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత చదువుల్లో రాణించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని రషీద్‌ను కొనియాడారు. అలాగే, సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు తుంబూరి దయాకర్ రెడ్డిని కూడా గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియాతో పాటు షేక్ హసన్, షేక్ నజీరుద్దీన్, షేక్ బాబు సాహెబ్, షేక్ చందుపాషా, షేక్ అమీర్, ఖలీల్, ఇమామ్, కృష్ణమూర్తి, రహీం, జుల్ఫికర్ అలీ, శంషుద్దీన్, అహ్మద్ మరియు ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధుల బకాయిలపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధుల బకాయిల విడుదల చేయించాలని మానవ హక్కుల కమిషన్‌లో గిరిజన విద్యార్థి సేవా సంఘం ఋుఅధ్యక్షుడు రామవత్ రవి రాథోడ్ బుధవారం ఫిర్యాదు చేశారు . పెండింగ్ లో ఉన్న రూ. 218 కోట్లు విడుదల చేయాలని రాథోడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద దళిత, గిరిజన (SC/ST) విద్యార్థుల విద్యా భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నారని, 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' (BAS) పథకం నిధుల నిలిపివేతపై నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**- "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ, మానవహారం, అవగాహన కార్యక్రమం**



వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్15(విజన్ ఆంధ్ర); వరంగల్ నగరంలోని ఉర్సు రంగాలీల మైదానం కూడలి వద్ద బుధవారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, వాహనదారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సురక్షిత డ్రైవింగ్‌కు సంబంధించిన నియమాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, ద్విచక్ర వాహనం నడిపించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు కూడా హెల్మెట్లు అందజేసి, రోడ్డు భద్రతపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, పోలీసు, రవాణా శాఖ అధికారులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర) : వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు, జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం




జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బ్రీత్ ఎనలైజర్స్, స్పీడ్ గన్స్ అవసరం మేరకు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**- దేవరకద్ర ఎస్ ఐ నాగన్న**

మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని దేవరకద్ర లిఎస్ ఐ బి. నాగన్నలి పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లి99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలి కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో బుధవారం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. లిఅరైవ్ - అలైవ్‌లి కార్యక్రమంలో భాగంగా లిఎస్ ఐ బి.నాగన్నలి ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున మానవహారం ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనం పై ప్రయానించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తామని, రోడ్ల పై అధిక వేగం తో, మద్యం సేవించి వాహనం నడపమని అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా లిఎస్ ఐ నాగన్నలి మాట్లాడుతూ



వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, మద్యం సేవించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావొద్దన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దన్నారు. క్రమశిక్షణ తో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయు లు,యువకులు, ఎస్ ఐ నాగన్న ను పెద్ద ఎత్తున సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, పెద్ద మోని ఆంజనేయులు, బోయ రాములు, నాగరాజు, మన్యం, బాలయ్య, రాజు గౌడ్, మన్యం కొండ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. రాజశేఖర్, పోలీస్ కానిస్టేబుళ్ళు పి. శ్రీనివాసులు, యం. నాను నాయక్, వి. లక్ష్మణ్, ఉపాధ్యాయులు దోమ శంకర్, చంద్ర శేఖర్, మదన్, విజయ లక్ష్మీ, సుజాత, వెంకట్రాములు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా గ్రూప్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనిలో ఏడాదికి 5 లక్షల ఉద్యోగవకాశాలు

**- తెలంగాణ రాష్ట్ర వాసులకు 90 వేల వీసా లు**

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 15,(విజన్ ఆంధ్ర) : జర్మనీ దేశంలో ఏడాదికి 5 లక్షల ఉద్యోగ అవకాశాలను టాంకామ్ సంస్థ ద్వార కల్పించనున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని అయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. విదేశాల్లో ఉద్యోగావకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎస్ 3 జర్మనీ వంటి దేశాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని, తెలంగాణ యువత ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జర్మనీలో ప్రతి సంవత్సరం సుమారు 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉందని, అందుకు అనుగుణంగా ప్రతి ఏడాది 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏటీసీల ద్వారా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం రూ,4,వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. టాంకామ్ ద్వారా నాలుగు నెలల్లోనే జర్మన్ భాష శిక్షణ అందిస్తామని, ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విదేశాల్లో భారతీయులకు మంచి పేరు ఉందని, అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని గుర్తుచేశారు. నెలకు రూ,2 లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందుతుందన్నారు. ప్రయివేట్ ఏజెన్సీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. స్థానిక నిరుద్యోగ యువత టాంకామ్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

# జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి



ఖమ్మం అర్బన్ మార్చి 15 (విజన్ ఆంధ్ర ) : నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# మహమ్మదాబాద్ లోని గండీడ్ కె.జి .బి.వి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**- విధుల పట్ల నిర్లక్షం వహించిన ముగ్గురు పాఠశాల సిబ్బంది పై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్.**

**- కె జి బి వి ప్రత్యేక అధికారి సస్పెండ్**

**- సి.ఆర్.టి ఇంగ్లీష్ అధ్యాపకురాలికి షోకాజ్ జారీ.**

**- నైట్ వాచ్ మెన్ సస్పెన్షన్.**





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గండీడ్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పాఠశాల సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో సరైన పర్యవేక్షణ చేయకుండా ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కె. జి. బి. వి ప్రత్యేక అధికారి డి.పావనిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే సి.ఆర్.టీ ఇంగ్లీష్ అధ్యాపకురాలైన శోభ విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పనందుకు షోకాజ్ నోటీసు జారీచేశారు. పాఠశాల నైట్ వాచ్మెన్ జైతున్ బేగం, తన భర్త ద్వారా నైట్ డ్యూటీ చేయిస్తున్నందున సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. తనకి సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాఠశాలలో ని 7, 8, 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మీరు బాగా చదువుతున్నారా? టీచర్లు పాఠాలు సరిగా బోధిస్తున్నారా? లేదా? పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అనే విషయాలను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ, హిమోగ్లోబిన్ శాతం ఎంత ఉన్నది, తరచుగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని డార్మెట్రీ ని సందర్శించి పరిశీలించారు. డార్మెట్రిలో ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. వేసవిలో వేడి ఎక్కువగా ఉన్నందున డార్మెట్రీలో, తరగతి గదులలో కచ్చితంగా ఫ్యాన్లు, లైట్లు ఉండేటట్టు చూసుకోవాలని, ఈ సందర్భంగా విద్యార్థులు వర్షాకాలంలో సీలింగ్ పైకప్పు నుండి తరచూ నీరు కారుతుందని కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు శుభ్రమైన త్రాగు నీరు అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మరుగు దొడ్లు, వాటిలో నీటి వసతి సరిగా ఉన్నదా లేదా అనే విషయాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్టోర్ రూము ను సందర్శించి స్టాక్ రికార్డును పరిశీలించారు. పప్పు, బియ్యం, నూనె, కూరగాయల స్టాక్ వివరాలు ఎందుకు సరిగా నిర్వహించడంలేదని అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయా కళాదినోత్సవం..

**- సంస్కృతి సాంప్రదాయనికి మార్గ దర్శకులు కళా కారులు...**



నారాయణపేట ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర) : భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుతు కనుమరుగవుతున్న కళలలకు జీవం పోస్తూ కళలను కాపాడుతున్న మార్గ దర్శకులు కళా కారులని నేటి యుగంలో పసితనం నుండే చిన్నారులకు చదువు తోపాటు కళలు నేర్పించి దేశ సంస్కృతిని కాపా డాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ టివి రేడియో గాయకులు సంగనర్సింహులు అన్నారు బుధవారం రాగమయి నృత్య సంగీత శిక్షణ కేంద్రంలో జాతీయ కళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అంతకు ముందు సరస్వతిమాత నట రాజస్వామి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్పి బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నృత్య శిక్షకులు మల్లేష్ సీతార్ శిక్షకురాలు సువర్ణ సీనియర్ గాయకులు సంగ నర్సింహులును శాలువ జ్ఞాపికలతో సత్కరించి మిఠాయి లను పంపిణి చేశారు ఈకార్యక్రమంలో ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నరు

# నేటి అర్ధరాత్రి నుంచి సముద్రంలో వేట నిషేధం

## జూన్ 14 వరకు 61 రోజుల పాటు అమలు..

## మత్స్యకార భరోసా కింద రూ. 20 వేల సాయం



ఒంగోలు సముద్ర మత్స్య సంపద పునరుత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి నుంచి సముద్రంలో చేపల వేటపై నిషేధం అమలులోకి రానుంది. ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు ఈ నిషేధం కొనసాగుతుంది. మెకనైజ్డ్ బోట్లు, మరపడవలు సముద్రంలోకి వెళ్లకుండా అధికారులు ఇప్పటికే తీరప్రాంత గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సముద్రంలో చేపల పునరుత్పత్తి కాలంలో వేట సాగిస్తే వాటి గుడ్లు, చిన్న పిల్లలు వలల్లో చిక్కుకుని మత్స్య సంపద అంతరించిపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రతి ఏటా ఈ కాలాన్ని 'వేట నిషేధ కాలం'గా పరిగణిస్తారు. జిల్లాలోని 70 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఉన్న ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు మండలాల పరిధిలోని సుమారు 8 వేల మత్స్యకార కుటుంబాలపై ఈ ప్రభావం పడనుంది. సంప్రదాయ మోటారు లేని పడవలకు మాత్రం ఈ నిషేధం నుండి మినహాయింపు ఉంటుంది. వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. గతంలో ఉన్న రూ. 10 వేల భృతిని కూటమి ప్రభుత్వం రూ. 20 వేలకు పెంచి నేరుగా మత్స్యకారుల ఖాతాల్లో జమ చేస్తోంది. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచడం జరిగింది. మత్స్యకార భరోసా పథకానికి అర్హులను గుర్తించేందుకు ఈ నెల 17న మత్స్యశాఖ అధికారులు ప్రత్యేక బృందాలతో తీరప్రాంత గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నారు. లైసెన్స్ ఉన్న బోటు యజమానితో పాటు అందులో పనిచేసే ఐదుగురు వరకు ఈ పథకం వర్తించనుంది. అధికారులు సేకరించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వానికి పంపుతారు. నిషేధ కాలంలో ఎవరైనా అక్రమంగా సముద్రంలోకి వేటకు వెళ్తే రూ. 5 వేల జరిమానాతో పాటు, ఏడాది పాటు వారి వేట లైసెన్స్‌ను రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు ఈ 61 రోజులు ప్రభుత్వానికి సహకరించాలని మత్స్యశాఖ అధికారులు కోరుతున్నారు.

# చారిత్రక కట్టడాల అభివృద్ధిపై మంత్రి జూపల్లి ఫోకస్

హైదరాబాద్: తెలంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం గోల్కొండ జోన్ లోని సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియం ను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో మంత్రి జూపల్లి పర్యటించి, కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పరిశీలించి,వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోప్ వే..: కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. పురావస్తు శాఖ, జీ హెచ్ ఎం సి, హెచ్ ఎం డీ ఏ, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోసే పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని జీ హెచ్ ఎం సి అధికారులు ఆదేశించారు. అనంతరం గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం



చేయాలన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోన్యుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు.

అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.

# బిహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి



పాట్నా: బిహార్ నూతన సీఎంగా బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణం చేశారు. బుధవారం పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ ప్రమాణం చేశారు. గవర్నర్ సయ్యద్ అట హస్నైన్.. సామ్రాట్‌తో ప్రమాణం చేయించారు. ఇప్పటిదాకా సీఎంగా ఉన్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజ్యసభలో సభ్యత్వం పొందారు. ఇప్పుడు ఆయన స్థానంలో సామ్రాట్ చౌదరి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. బిహార్‌లో ప్రస్తుతం జేడీయూ, బీజేపీ, ఇతర పార్టీలతో కలిసి ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. ఇంతకాలం జేడీయూ నుంచి నితీష్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించగా, ఇంతకాలం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత సామ్రాట్ చౌదరి సీఎం పదవి చేపట్టారు. బీజేపీకి సీఎం పదవి దక్కడంతో జేడీయూకు రెండు డిప్యూటీ సీఎం పదవులు లభించాయి. జేడీయూ ఎమ్మెల్యే విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌లు డిప్యూటీ సీఎంలుగా ఎన్నికయ్యారు. వీరికి క్యాబినెట్ మినిస్టర్లుగా హోదా దక్కుతుంది. బీజేపీ తరపున బిహార్‌లో సీఎం పదవి చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతవరకు రెండు దశాబ్దాల వరకు బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగి ఉంది. కానీ, ఒక్కసారి కూడా బీజేపీకి సీఎం పదవి దక్కలేదు. తొలిసారి ఆ పార్టీ నుంచి సామ్రాట్ సీఎం పదవి చేపట్టి అరుదైన ఘనత దక్కించుకున్నారు.

సామ్రాట్. సీఎంగా ప్రమాణం చేసిన వెంటనే సామ్రాట్.. సెక్రటేరియట్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం దేశంలో సీఎం పదవిలో కొనసాగుతున్న 16వ బీజేపీ నేతగా సామ్రాట్ నిలిచారు. అంటే.. ప్రస్తుతం 16 రాష్ట్రాల్లో సీఎంలుగా బీజేపీ నేతలు కొనసాగుతున్నారు. దేశంలోని రాష్ట్రాల్లో ఇప్పటివరకు బీజేపీ తరపున సీఎం పదవి దక్కిన 19వ రాష్ట్రం బిహార్. బీజేపీ చరిత్రలో ఆ పార్టీ నుంచి సీఎం పదవి దక్కించుకున్న 57వ వ్యక్తి సామ్రాట్. గతంలో ఆర్‌జేడీలో ఉన్న ఆయన 2017లో బీజేపీలో చేరారు. బిహార్‌లో వచ్చే నెలలో మంత్రివర్గ విస్తరణ జరగనుంది.

# చమురు మంటలు తప్పవా..

## హెర్ముజ్ దిగ్బంధంతో ఇంధన సంక్షోభం తీవ్రతరం



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెర్ముజ్ జలసంధిపై నావికా దిగ్బంధానికి ఆదేశించడంతో పశ్చిమాసియాలో యుద్ధానికి త్వరితగతిన ముగింపు లభించగలదన్న ఆశలు సన్నగిల్లాయి. ఇరాన్‌తో ప్రతిష్టంభన కారణంగా ఇప్పటికే చరిత్రలోనే అ్యతంత తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడింది. ఇరాన్, అరేబియా గల్ఫ్, ఒమన్ గల్ఫ్ సహా ఓడరేవులు, తీరప్రాంతాల్లోకి ప్రవేశించే లేదా బయలుదేరే అన్ని దేశాల నౌకలను లక్ష్యంగా చేసుకుని ఈ దిగ్బంధం సోమవారం ఉదయం 10 గంటలకు(ఈస్టర్న్ టైమ్) అమల్లోకి వస్తుందని అమెరికా సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్ గత వారం ప్రకటించిన రెండు వారాల కాల్పుల విరమణ ప్రకటనతో హెర్ముజ్ జలసంధి గుండా స్వల్పంగా పెరిగిన ట్యాంకర్ ట్రాఫిక్ ట్రంప్ తాజా ప్రకటనతో మళ్లీ నిలిచిపోయినట్లు లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్ తెలిపింది. జలసంధి గుండా వెలుపలకు నిష్క్రమించడానికి వెళుతున్న రెండు నౌకలు మళ్లీ వెనుదిరిగినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. బ్రెంట్ ముడిచమురు 7 శాతం పెరిగి 101.86 డాలర్లకు చేరింది.ముదిరిన చమురు సంక్షోభం: ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన తొలి దాడులకు ముందు ప్రపంచ చమురులో సుమారు ఐదో వంతు హెర్ముజ్ జలసంధి గుండా రవాణా అయ్యేది. అప్పటి నుంచి ఆ ప్రవాహం చాలావరకు తగ్గిపోయి, చమురు, ఎరువులు, దుస్తులు, పారిశ్రామిక వస్తువుల సరఫరా గొలుసులను తలకిందులు చేసింది. ఈ యుద్ధానికి పరిష్కారం లభించినప్పటికీ పేరుకుపోయిన ఆర్డర్లను పూర్తి చేయడానికి వారాలు పట్టవచ్చని నిపుణులు హెచ్చరించారు. పూర్తి దిగ్బంధం వల్ల సంక్షోభం మరింత ముదురుతుంది. ఇప్పుడు పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వస్తున్న ఏకైక చమురును మార్కెట్ నుంచి తొలగిస్తే చమురు ధర బ్యారెల్‌కు సుమారు 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని రెస్పాన్సిబుల్ స్టేట్ క్రాఫ్ట్ వైస్ ప్రెసిడెంట్ ట్రీటా పార్సీ తెలిపారు. ముడిచమురుతోపాటు ఆహార ఉత్పత్తి, సెమీకండక్టర్ తయారీకి కీలకమైన ముడి పదార్థాలైన ఎరువులు, హీలియం వంటి వస్తువుల ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచుతుందని ఫెడ్ వాచ్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బెన్ ఎమోన్స్ తెలిపారు.

చైనాపై తీవ్ర ప్రభావం: ఈ దిగ్బంధం ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కూడా ఈ యుద్ధంలోకి లాగే ప్రమాదం ఉంది. చైనా ఇప్పటికీ ఇరాన్‌కు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఈ జలసంధి ద్వారా రవాణాను స్వీకరిస్తూనే ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ నుంచి చమురును తీసుకువెళ్లే ట్యాంకర్లపై పూర్తిస్థాయి నిషేధం ఆ సరఫరాను నిలిపివేసే ప్రమాదం ఉంది. ఇది వచ్చే నెలలో ట్రంప్ చైనా పర్యటనకు ముందు బీజింగ్‌తో అమెరికా ఉద్రిక్తతలను మళ్లీ రాజేసే అవకాశం ఉంది. ట్రంప్ మళ్లీ ఉద్రిక్తతల పెంపునకు సిద్ధపడతారా అన్నది అనుమానాస్పదమేనని పార్సీ చెప్పారు. ఇరాన్‌తో సురక్షిత మార్గాల ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, పాకిస్థాన్ వంటి దేశాలు కూడా ఈ ఘర్షణలో చిక్కుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అయితే ఈ దిగ్బంధాన్ని పరిస్థితిని తీవ్రతరం చేసే అంతిమ చర్యగా కాకుండా ఒక బలవంతపు ఒత్తిడిగా విశ్లేషకులు భావిస్తున్నారు. చర్చలు మళ్లీ ప్రారంభం కావని లేదా కాల్పుల విరమణ ముగిసిందని ఇరుపక్షాలు స్పష్టంగా చెప్పనందున ఈ చర్యలన్నిటినీ చర్చల్లోని ఎత్తుగడలు, బెదిరింపులుగానే పరిగణించాలి అని పార్సీ అన్నారు.ట్టబద్ధత లేదు: ఈ దిగ్బంధం చట్టపరంగా కూడా వివాదాస్పదమైన ట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హెర్ముజ్ గుండా నౌకల రాకపోకలను మూసివేయడానికి లేదా అడ్డుకోవడానికి అమెరికాకు, ఇరాన్‌కు అధికారం లేదని వారు పేర్కొన్నారు. హెర్ముజ్ జలసంధికి ఇరాన్, ఒమన్ మాత్రమే తీరప్రాంత దేశాలని, వాటికి కూడా రవాణా మార్గాలను నిలిపివేయడం నిషిద్ధమని వారు పేర్కొన్నారు.

# వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

విజయవాడ, : వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.

బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరిం చారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే? వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాం లో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

# భానుడి ఉగ్రరూపం

## 43 డిగ్రీలు దాటిన ఎండలు



నల్గొండ, ఏప్రిల్ 15, : తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఏప్రిల్ నెల సగం కూడా గడవకముందే భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. సాధారణంగా మే నెలలో ఉండే ఎండలు ఇప్పుడు ఏప్రిల్‌లోనే కనిపిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే ఐదు రోజుల్లో ఎండలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఏప్రిల్ మధ్యలోనే ఎండలు ఇలా ఉంటే మే నెల పరిస్థితి ఏంటని ప్రజలు భయపడిపోతున్నారు. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తూ ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటి నమోదయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవుతుండగా.. మధ్యాహ్నం 12 తర్వాత బయటకు రావాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితులు ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఆ తర్వాత నిర్మల్ 43.3 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్ 43.3, ఆదిలాబాద్ 43.2, సిద్దిపేట 42.9, కామారెడ్డి 42.8, కరీంనగర్ 42.8, మంచిర్యాల 42.8, సిరిసిల్ల 42.8, సంగారెడ్డి 42.8, గద్వాల 42.7, ఆసిఫాబాద్ 42.7, నాగర్ కర్నూల్ 42.7, పెద్దపల్లిలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు చెప్పారు. మరో ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.గత కొద్దిరోజులుగా విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. తీవ్రమైన ఎండలు ఉంటున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావొద్దని కోరారు. 'ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు మీ మీ పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండడం శ్రేయస్కరం. తప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే.. తల మీద టోపీ, లేదా టవల్, లేదా మరేదైనా వస్త్రాలు ఉపయోగించడం అవసరం, సురక్షితం కూడా. ఈ విధమైన చర్యలు తీసుకొనట్లైతే ఎండదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుంది.

